# నివాస్ న్యూస్
## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 354 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, ఆదివారం.27.04.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


# కాలేశ్వరంలో భారీ అవినీతి లీలలు..!

**అధికారుల విలాసాలకు భగ్గుమన్న భోగాలు...!**

**హరి రామ్, శరత్ చంద్, వికాస్ రెడ్డి పాత్రపై తీవ్ర ఆరోపణలు**

తెలంగాణలో అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించిన కాలేశ్వరం ప్రాజెక్ట్ ఇప్పుడు భారీ అవినీతి ఆరోపణలతో దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా, ప్రాజెక్ట్ నిర్మాణంలో ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ బి. హరి రామ్ సహా అధికారుల ప్రమేయంతో వేల కోట్ల రూపాయలు ప్రజా ధనం దోచుకున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**అవినీతి బాగోతం వెలుగులోకి..!**

సిద్దిపేట డివిజన్ పరిధిలో హరి రామ్ నడిపించిన అవినీతి చక్రాన్ని డీఈఈలు మరియు ఏఈఈలు అయిన జి. శరత్ చందు, వికాస్ రెడ్డి కలిసి ప్రోత్సహించినట్టు ఆరోపణలు ఉన్నాయి. అధికారిక సమాచారం ప్రకారం, ఈ ముగ్గురు కలిసి వేల కోట్ల రూపాయలు ప్రజల సొమ్మును అక్రమంగా లూటీ చేసినట్టు ఆధారాలు వెల్లడయ్యాయి.

హరి రామ్ సుమారు వెయ్యి కోట్ల రూపాయలకు పైగా, శరత్ చందు వంద కోట్లకు పైగా అక్రమ సంపద కూడబెట్టినట్టు సమాచారం. వీరి పేరిట హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో విలాసవంతమైన ఫామ్‌హౌస్‌లు, ప్లాట్లు, ఇంటిప్రాపర్టీలు లభ్యమయ్యాయని తెలిసింది.

**త్వరలోనే సాక్షాలతో ముందుకు వస్తానని చెబుతున్న చుంచు కుమార్..!**

అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ మీడియాతో మాట్లాడుతూ ..!

"హరి రామ్, శరత్ చందు, వికాస్ రెడ్డి లాంటి అధికారుల అక్రమ ఆస్తులపై సంపూర్ణ ఆధారాలను సిబిఐ, ఏసిబి, ఈడి, ఐటి సంస్థలకు తగిన ఆధారాలు ప్రశ్నిస్తే దొరుకుతాయని ," అని వెల్లడించారు.



అదే విధంగా, ప్రాజెక్ట్ మొత్తం విలువను దృష్టిలో ఉంచుకుంటే కాలేశ్వరం అవినీతి మోతాదు ఊహించదగినదిగా ఉందని అన్నారు.

**ప్రభుత్వం చర్యలకై డిమాండ్..!**

**చుంచు కుమార్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి గట్టి డిమాండ్ చేశారు**

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 26

హరి రామ్ మరియు అతని అనుచరులపై సిబిఐ, హైకోర్టు, ఏసిబి, ఈడి సంస్థలతో సమగ్ర విచారణ జరపాలి. ప్రజల ధనాన్ని అక్రమంగా దోచిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. దొంగ అధికారుల అక్రమ ఆస్తులను ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలి. సీరియస్‌గా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ..! "ఎవరు ఎంతటి శక్తివంతులైనా, ప్రజల ధనాన్ని దోచిన వారిని వదిలిపెట్టం. సిబిఐ, ఈడి సహకారంతో ప్రత్యేక సిట్టింగ్ జడ్జి ఆధ్వర్యంలో విచారణ జరిపించుతాం," అని అధికారికంగా హామీ ఇచ్చారు. సమాజ శక్తి ం ప్రజల న్యాయ పోరాటం నంగారాభేరి లంబాడకుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ నాయక్ మాట్లాడుతూ: "ప్రజల సొమ్ము కొల్లగొట్టిన అధికారులపై శిక్ష తప్పదని, వారు ఎంతటి నేతల అండతో ఉన్నా కూడా ప్రజా ధనాన్ని స్వాహా చేసే దొంగలుగా నేరుగా బహిరంగ పరచాలి," అని తెలిపారు.

అలాగే, శ్రీశ్రీ వేమన పద్యాన్ని ఉదహరిస్తూ:

'దొంగ నోరమూసెడి దండుగౌరవమూ ఎ నంగ నాచీలకు శిక్షింప నారాజు ధర్మమే', అని న్యాయ పోరాటానికి పిలుపునిచ్చారు.

కాలేశ్వరం అవినీతి తెలంగాణ ప్రజల నమ్మకాన్ని తుడిచివేసే మోసపూరిత చర్య. ప్రజల ధనాన్ని చీల్చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, ప్రజాస్వామ్య విలువలను రక్షించాల్సిన బాధ్యత ఇప్పుడు ప్రభుత్వంపై ఉంది.






# పహల్గాం ఉగ్రదాడి బాధితుల కోసం ఢిల్లీ ఏపీ భవన్ లో ఎమర్జెన్సీ డెస్క్ ఏర్పాటు చేశాం.




ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 26

బాధితులను సురక్షితంగా రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. ఎటువంటి సహాయం అవసరం అయినా 9818395787 నంబర్ కు కాల్ చేయండి.

# పాకిస్థాన్ కు ఒక్క చుక్క నీటిని కూడా వెళ్లనివ్వం కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్

ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్

ఏప్రిల్ 26 పహల్గామ్ ఉగ్ర దాడి నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆధ్యక్షతన ఉన్నత స్థాయి సమావేశం ఉగ్ర దాడికి వ్యతిరేకంగా ప్రధాని మోదీ పలు ఆదేశాలు జారీ చేశారన్న కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేస్తూ తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమైనదిగా వెల్లడి పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత ప్రభుత్వం ఇప్పటికే పలు కీలక నిర్ణయాలు తీసుకున్న విషయం విదితమే. ఈ క్రమంలో భారత్ నుంచి పాకిస్థాన్‌కు చుక్క నీరు కూడా వెళ్లనీయమని కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ స్పష్టం చేశారు. ఉగ్రదాడితో నెలకొన్న పరిస్థితులపై శుక్రవారం కేంద్ర హోంమంత్రి అమిత్ షా నేతృత్వంలో ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న కేంద్ర మంత్రి




పాటిల్ ఆ తర్వాత మీడియాతో మాట్లాడుతూ ఉగ్రదాడికి వ్యతిరేకంగా ప్రధాని మోదీ పలు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. వాటిని సమర్థవంతంగా అమలు చేస్తామని పేర్కొన్నారు. ముఖ్యంగా సింధు నదీ జలాల ఒప్పందంలో భవిష్యత్తు కార్యచరణ గురించి ఈ సమావేశంలో చర్చించామని వెల్లడించారు. ఉగ్రదాడులను సహించేది లేదని పాకిస్థాన్‌కు గట్టి హెచ్చరిక జారీ చేయడం జరిగిందని అన్నారు. సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేస్తూ తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమైనదని, ఇది సమర్థనీయమని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.


# మత్స్యకార కుటుంబాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భేటీ



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 26

శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల నియోజకవర్గం, బుడగట్లపాలెంలో మత్స్యకారుల సేవలో పథకం ప్రారంభోత్సవం సందర్భంగా మత్స్యకార కుటుంబాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. సముద్రతీరంలో మత్స్యకార కుటుంబం అయిన మద్దు పోలేష్, రామలక్ష్మీతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. కారి రాంబాబు, ఉప్పాడ సీతోగ్య, చింతపల్లి ఎర్రయ్యతో ముచ్చటించారు. మద్దు లక్ష్మమ్మ, కారి సీతమ్మ, వారధి పైడమ్మతో మాట్లాడి చేపలు ఎండబెట్టే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. కమ్యూనిటీ హాల్‌కు చేరుకున్న సీఎం...చేపల బోట్లు మరమ్మతులు చేసే కార్మికులు మైలపల్లి పోతురాజు, కారి రాంబాబుతో కాసేపు సంభాషించారు. చేపలు నిల్వ చేసుకునే ఐస్ బాక్సులు, చేపలు పట్టే వలలను పరిశీలించారు.

# 48 గంటల్లో ఖాళీ చేయండి




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్26

పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌పై భారత్ కఠిన నిర్ణయాలు తీసుకుంది. పాకిస్థానీయుల వీసాలను రద్దు చేసింది. 48 గంటల్లో ఖాళీ చేయాలని కేంద్రం ఆదేశాలు ఇచ్చింది. అయితే మానవతా దృక్పథంతో వైద్య, దౌత్య మరియు దీర్ఘకాలిక వర్గాలకు కొంత మినహా యించింది. తాజాగా వారికి కూడా కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈనెల 29మంగళవారం వరకు మాత్రమే అన్ని రకాల వీసా చెల్లుబాటు అవుతోందని.. అనంతరం వీసా పని చేయదని.. తక్షణమే అన్ని రకాల వీసాలు రద్దు చేయబడిన కారణాన పాకిస్థానీయులు వెళ్లిపోవాలని కేంద్రం ఆదేశించింది. ఈ నెల 29 తర్వాత వీసాలు పని చేయవని ఢిల్లీ ప్రభుత్వం కూడా ప్రకటిం చింది. ఉద్రిక్తతలు మరింత తీవ్రం కావడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇక పాకిస్థానీయులకు కొత్త వీసాలు జారీ చేయబడ వని.. దయచేసి అధికారిక నోటిఫికేషన్ చదవాలని ఢిల్లీ ప్రభుత్వం పేర్కొంది. కేంద్ర నిర్ణయాన్ని ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా రీట్వీట్ చేశారు. 29లోపు వెళ్లకపోతే అవసరమైన చర్యలు ఉంటాయని రేఖా గుప్తా హెచ్చరించారు. పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత భారత్ కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. ఇప్పటికే సింధు జలాలు నిలిపివేసింది.

# హైదరాబాద్ లో పాకిస్తాన్ యువకుడు అరెస్టు?

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 26

ఇటీవల చోటుచేసుకున్న ఉగ్రదాడి ఘటన దేశవ్యా ప్తంగా తీవ్ర ప్రకంపనలు రేపింది. ఈ దాడి నేపథ్యం లో భారత ప్రభుత్వం పాకి స్తాన్ పౌరుల విషయంలో కఠినమైన చర్యలు తీసుకో వాలని నిర్ణయించింది. ఇప్పటికే కేంద్రం పాక్ పౌరు లకు ఇచ్చిన వీసాలను రద్దు చేసింది. అంతేకాకుండా, భారత్‌లో ఉన్న పాక్ పౌరులకు దేశం విడిచి వెళ్లాలంటూ స్పష్టమైన ఆదేశాలు కూడా జారీ చేసింది. ఈ నిబంధనల మేరకు అన్ని రాష్ట్రాల్లో భద్రతా సంస్థలు అప్రమ త్తమయ్యాయి. తెలంగాణలోనూ పోలీసు అధికారులు రాష్ట్రవ్యాప్తం గా తనిఖీలను ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో నిర్వహిం చిన తనిఖీల్లో పాకిస్తాన్‌కు చెందిన ఓ యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతను మహమ్మద్ ఫయాజ్‌గా గుర్తించబడ్డా డు. పోలీసుల ప్రాథమిక విచారణలో ఫయాజ్ గతం లో దుబాయ్‌లో ఉద్యోగం చేస్తూ జీవించేవాడని, ఇటీవల హైదరాబాద్ పాతబస్తీకి చెందిన ఓ యువతిని వివాహం చేసుకున్నాడని తేలింది. తన భార్యను కలిసేందుకు పాకిస్తాన్ నుంచి నేరుగా రావడం కష్టమని భావించి, నేపాల్ మీదుగా భారత్‌లోకి ప్రవేశించి చివరకు హైదరా బాద్‌కు చేరుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. మహమ్మద్ ఫయాజ్ ఈ విధంగా ఎలా భారత్‌లోకి ప్రవేశించాడు? అతడికి సహాయం చేసిన ఇతర వ్యక్తులు ఉన్నారా? అతడి రాక వెనుక ఇతర ఉద్దేశాలు ఏమైనా ఉన్నాయా? అనే కోణాల్లో పోలీసులు ఇప్పుడు లోతుగా విచారణ చేస్తున్నారు. ఫయాజ్ ప్రయాణ



వివ రాలు, వీసా సమాచారం, నేపాల్ నుంచి వచ్చిన దారులు, అతడి ఇతర సంబంధాలపై అధికారులు సుదీర్ఘంగా విచారిస్తున్నా రు. విచారణ పూర్తయిన తర్వాత, అతడిని పాకిస్తాన్‌కు డిపోర్ట్ చేసే చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఈ ఘటన మరోసారి పాకిస్తాన్ పౌరులపై కేంద్ర ప్రభుత్వం తమ నిఘాను బలపరుస్తున్నట్లు స్పష్టంగా చూపిస్తోంది. భద్రతా పరంగా ఏ విషయానికీ రాజీపడకుండా, ప్రతి చిన్న వివరాన్ని పరిశీలిస్తూ చర్యలు తీసుకుంటున్న అధికారులు, ప్రజల భద్రతకే ప్రాముఖ్యత ఇస్తున్నారని స్పష్టమవుతోంది.

## హౌసింగ్ బోర్డ్ కాలనీ అధ్యక్ష ఎన్నికల్లో గెలుపు దిశగా కోల సమ్మయ్య



హనుమకొండ జిల్లా ఏప్రిల్ 26 నివాస్ న్యూస్ ప్రతినిధి:-

హనుమకొండ, హౌసింగ్ బోర్డ్ కాలనీ అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న కోల సమ్మయ్య శనివారం ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తూ గెలుపు దిశలో ఉన్నారు.అధ్యక్ష అభ్యర్థి కోల సమ్మయ్య మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా హౌసింగ్ బోర్డు కాలనీ అభివృద్ధి పనులలో పాలు పంచుకుంటున్నానని,అన్ని వర్గాల ప్రజల సహకారంతో మరింత అభివృద్ధి పనులను జరిపించాలనే దృఢ సంకల్పంతో అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్నానని అన్నారు. తేదీ 27 -4 -2025 ఆదివారం (ఉదయం ఏనిమిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఎన్నికలు ఉ ంటాయని అన్నారు. అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్నానని, గొడుగు గుర్తుకు ఓటేసి తనను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని హౌసింగ్ బోర్డ్ కాలనీ వాసులను కోరారు. కార్యక్రమంలో 51 వ డివిజన్ మాజీ అధ్యక్షురాలు పెండేల శ్వేతారెడ్డి, కోల విజయ శ్రీ, లత, గీత తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంచుకోవాలి : టి ఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి




నివాస్ న్యూస్ పాల్వంచ

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ ఉద్యమ తరగతులు రెండవ రోజు శ్రీరామా ఫంక్షన్ హాల్ పెద్దమ్మ గుడి పాల్వంచ నందు జరిగాయి. జిల్లా ప్రధాన ఉదయం సెషన్ ను జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు ప్రారంభించారు. శిక్షణ తరగతులను ఉద్దేశించి రాష్ట్ర కార్యదర్శి బి.రాజు,రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్ కృష్ణ మాట్లాడారు. ఉదయం సెషన్ ఉద్యమ తరగతులను టి ఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి విద్యారంగం శాస్త్రీయ దృక్పథం అనే అంశంపై తరగతులను బోధించారు.ఈ తరగతుల ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పతాన్ని పెంచాలని మూఢనమ్మకాలు తొలగించాలని బోధించారు. ఉపాధ్యాయులు శాస్త్రీ ఆలోచనలు కలిగి ఉండాలని ఈ సృష్టిలో శాస్త్ర విజ్ఞానం అపారమైనదని తెలిపారు. ఉదయం సెషన్కు ప్రిన్సిపల్ గా బి మురలీమోహన్ వ్యవహరించారు. మధ్యాహ్న భోజనం అనంతరం రెండవ సెషన్ జరిగింది. ఈ సెషన్ లో సర్వీస్ రూల్స్ లీవ్ రూల్స్ అనే అంశంపై తరగతిని గెజిటెడ్ హెచ్.యం. ఏ.పద్మలత బోధించారు.ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ ఉపాధ్యాయులకు రావలసిన రాయితీలు,విధులు నిర్వహణలో చేయవలసిన పనులు వంటి విషయాలు తెలిపారు. ఉపాధ్యాయులకు అర్హత కలిగిన సెలవులు, అనారోగ్య కారణాల వలన పెట్టుకునే సెలవులు,వివిధ రకాల జబ్బులకు ఇచ్చే సెలవులు వంటి అన్ని అంశాలు కూలంకషంగా వివరించారు.ఈ సెషన్ కు ప్రిన్సిపల్ గా జిల్లా ఉపాధ్యక్షురాలు వి.వరలక్ష్మి వ్యవహరించారు.అనంతరం ఈ రెండు రోజుల ఉద్యమ తరగతుల సహకరించిన సీనియర్ ఉపాధ్యాయులు బి.జానకి రాములు,అరవపల్లి సత్య నారాయణ,ఏ.నరసింహా రావు,ఎన్.ఇంద్రసేనారెడ్డి లకు మెమెంటోలు అందజేసారు.ఈ శిక్షణా తరగతులలో జిల్లా ఉపాధ్యక్షులు ఎం రాజయ్య, జిల్లా కార్యదర్శిలు, ఎస్ విజయ్ కుమార్,పి జయరాజు, ఎం రాజేశ్వరరావు, సత్యనారాయణ,టి.బాలు, ఆర్ రమేష్ కుమార్ ఎస్ కే యాకోబ్ పాషా,బి రాంబాబు,ఈ హాతిరామ్,డి దాసు, మండలాల బాధ్యులు సీతారామయ్య,విజయ భాస్కర్,భాస్కర్ రావు, బాలకృష్ణ,మంగీలాల్,చిన్నక్క, సత్య శ్రీ,బి పద్మ,జానకి,రాధా, యశోద,ఆశాలత, మంగతా యి,జిల్లా ఆఫీస్ బేరర్లు,జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా కమిటీ సభ్యులు,సీనియర్ సభ్యులు,టీఎస్ యుటిఎఫ్ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరంగల్ ఏకశిల అగ్రి ఎంప్లాయీస్ అసోసియేషన్ మరియు డీలర్స్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ




వరంగల్ నివాస్ న్యూస్ ప్రతినిధి

పహల్గాంలో భారతీయులపై జరిగిన ఘోర దాడిని వ్యతిరేకిస్తూ నిరసనగా మరియు ఆ మారణకాండలో చనిపోయిన వారి యొక్క కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియపరుస్తూ వరంగల్ ఏకశిల అగ్రి ఎంప్లాయీస్ అసోసియేషన్ మరియు డీలర్స్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించడం జరిగింది .

## సెలవులకు ఊరెళ్తున్నారా.. జరభద్రం!

ఇండ్లకు తాళాలు వేసి దూర ప్రయాణాలు చేసేవారు పోలీస్ వారికి సమాచారం అందించండి : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్




నివాస్ న్యూస్ కొత్తగూడెం

వేసవి కాలం సెలవులు ప్రారంభంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు.ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు.ఇంటిని వదిలి దూర ప్రయాణాలు చేసే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు. వేసవి సెలవుల దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని,ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు.రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీని ముమ్మరం చేస్తున్నామన్నారు.దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా,ఫోన్ నెంబర్ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలని...ఇంట్లో బంగారు నగలు,నగదు ఉంచొద్దు వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమమని, అనుమానస్పద,కొత్త వ్యక్తుల కదలికలపై డయల్ 100 నకు ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలిపారు

## తెలుగు భాషకు పట్టాభిషేకం గోడపత్రికను ఆవిష్కరించిన రాచాల



నివాస్ న్యూస్ ప్రతినిధి

తెలుగు భాష చైతన్య సమితి 12వ వార్షికోత్సవం సందర్భంగా "తెలుగు భాష అంతర్జాతీయ సదస్సు మరియు కవి సమ్మేళనం" మే 8వ తేదీ 2025 నాడు త్యాగరాయ గానసభ చిక్కడపల్లి, హైదరాబాద్ నందు జరిగే తెలుగు భాషకు పట్టాభిషేకం అనే కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను శనివారం బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ చే ఆవిష్కరింపబడింది. ఈ సందర్భంగా రాచాల యుగంధర్ గౌడ్ మాట్లాడుతూ తెలుగు భాషా చైతన్య సమితి వారు "తెలుగు భాషకు పట్టాభిషేకం" అనే కార్యక్రమం తెలంగాణలో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమానికి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉన్న భాషావేత్తలు తెలుగు భాషా అభిమానులు కవులు కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాష చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బడేసాబ్ ప్రధాన కార్యదర్శి డా.ఎడ్ల కల్లేష్ ఉపాధ్యక్షులు కర్చర్ల సత్యనారాయణ కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## సీబీఐ పేరుతో బెదిరింపులు డబ్బు ఇవ్వకుంటే కుమారులను చంపేస్తామని వీడియోకాల్ భయపడి ఆన్‌లైన్ ద్వారా నగదును బదిలీ చేసిన బాధితురాలు



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 26

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో సైబర్ నేరగాళ్లు ఘరానా మోసానికి పాల్పడ్డారు. కొత్తపేటలో ఓ విశ్రాంత ఉద్యోగినిని బెదిరించి ఆమె నుంచి భారీ మొత్తంలో డబ్బు కాజేశారు. బాధితురాలు రూ.30 లక్షల నగదును బ్యాంకులో జమ చేయడాన్ని కేటుగాళ్లు గమనించారు. ఆ తర్వాత ఆమె వివరాలు తీసుకొని సీబీఐ అధికారులమంటూ ఫోన్ చేశారు. డబ్బు ఇవ్వకుంటే కుమారులను చంపేస్తామని వీడియోకాల్ చేసి బెదిరించారు. దీంతో భయపడిన ఆమె ఆన్‌లైన్ ద్వారా నగదును బదిలీ చేశారు. ఆ తర్వాత అది మోసమని గ్రహించిన బాధితురాలు కొత్తపేట పోలీసులను ఆశ్రయించారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## గంజాయితో యువత భవిష్యత్ నాశనం


నివాస్ న్యూస్ ప్రతినిది

అరకులోయ రూరల్ .మండలంలోని లోతేరు వారపు సంతలో గంజాయితో కలిగే అనర్థాలపై ట్రైబల్ ఫ్యామిలీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ట్రైబల్ ఫ్యామిలీ వెల్ఫేర్ సొసైటీ వైస్ చైర్మన్ కిల్లో అప్పలస్వామి మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలు సేవించరాదన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి భవిష్యత్ కార్యాచరణాన్ని రూపొందించుకోవాలని సూచించారు. ప్రతి గ్రామంలో చదువుకున్న యువత ఉన్నారని, చెడు దారులకు వెళ్లకుండా తమ జీవితాలకు మంచి మార్గాలను ఎంచుకోవాలన్నారు. ఐటిడిఎ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మూఢనమ్మకాలు విడనాడాలని, వాటిని నమ్మి ప్రాణాలు పోగొట్టుకోకూడదని అవగాహన పరిచారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## పరీక్షల ఫలితాల వెలుగులో విద్యార్థుల మానసిక ఆరోగ్యం కోసం ప్రత్యేక చర్యలు

### డాక్టర్ సి. ఉమాగౌరి జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాఏప్రిల్ 26,నివాస్ న్యూస్ ప్రతినిధి:-

రాబోయే పరీక్షల ఫలితాల నేపథ్యంలో విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి. ఉమాగౌరి తెలిపారు. గత అనుభవాల ప్రకారం, పరీక్షల ఫలితాల సమయంలో విద్యార్థులు తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. దురదృష్టవశాత్తు, కొన్ని సందర్భాలలో తీవ్ర ఆందోళన ఆత్మహత్య ప్రయత్నాలకు దారితీసిన ఉదంతాలు కూడా చూశాము. ఇలాంటి బాధాకర ఘటనలు మరల జరగకుండా ఉండేందుకు, బాధ్యతతో ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు ఆమె స్పష్టం చేశారు. ఈ దిశగా, భారత ప్రభుత్వం మరియు తెలంగాణ ప్రభుత్వం సంయుక్తంగా ప్రారంభించిన "టెలి మానస్" సేవను డాక్టర్ ఉమాగౌరి వివరించారు. ఇది 24 గంటలు అందుబాటులో ఉండే ఉచిత టెలి-మానసిక ఆరోగ్య సహాయ సేవ. పరీక్షల ఫలితాల ఒత్తిడికి లోనయ్యే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అలాగే మానసిక ఒత్తిడితో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి ఇది ఓ కీలక మద్దతుగా నిలుస్తుంది.

టెలి మానస్‌ను సంప్రదించినప్పుడు, వారి భాషలోనే ముచ్చటించబడుతుంది.

ఆపై శిక్షణ పొందిన మానసిక ఆరోగ్య నిపుణులతో వారిని కనెక్ట్ చేస్తారు. వీర్లో మనోరోగ వైద్యులు, క్లినికల్ సైకాలజిస్టులు, మానసిక సామాజిక కార్యకర్తలు, నర్సులు ఉంటారు. వారు సమస్యని వినడమే కాదు, అవసరమైన మార్గదర్శకతను, మద్దతును కూడా అందిస్తారు.

డాక్టర్ ఉమాగౌరి మాట్లాడుతూ "టెలి మానస్ కేవలం హెల్ప్‌లైన్ మాత్రమే కాదు. ఇది ఒక స్నేహపూర్వక మద్దతు వ్యవస్థ. అవసరమైన సందర్భాలలో, మరింత ప్రత్యేక మానసిక ఆరోగ్య జోక్యాలకు సంబంధిత సదుపాయాలకు కూడా సూచిస్తారు. ఫలితాలపై ఆధారపడకుండా,విద్యార్థులు ఎదుర్కొనే ప్రతీ సవాల్‌లో మేము వారికి పక్కన ఉన్నాం. అవసరమైతే, టెలి మానస్‌ను సంప్రదించడంలో ఏ మాత్రం వెనకడగొద్దు."

టెలి మానస్ హెల్ప్‌లైన్ నంబర్లు: 14416 లేదా 1800-891-4416

ఈ సేవలను వినియోగించుకోవడం ద్వారా, విద్యార్థులు భయపడకుండా తమ భావాలను వ్యక్తం చేసేందుకు, సహాయం కోరేందుకు మరింత సులభతరం అవుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. పరీక్షల ఫలితాలు విద్యార్థుల జీవితాన్ని నిర్ణయించవు. ప్రతిఒక్కరి విలువ అనేది ఒక్క ఫలితంతో కొలవలేనిది అని స్పష్టం చేశారు.

## తెలంగాణ ప్రభుత్వం సమాచార పౌర సంబంధాల శాఖపత్రిక ప్రకటన 1

### భూభారతి చట్టం పై జరిగిన అవగాహన కార్యక్రమం....









మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఏప్రిల్ 26,నివాస్ న్యూస్ ప్రతినిధి:- సదస్సులోరైతులు తెలిపిన అన్ని సమస్యలకుఈ చట్టంలో పరిష్కరించే అవకాశం ఉందని, మీ గ్రామాలలో రెవెన్యూ అధికారులు నిర్వహించే రెవెన్యూ సదస్సులో మీరు దరఖాస్తులు ఇస్తే వాటికి శాశ్వత, సత్వర పరిష్కారం ఉ ంటుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం స్పష్టం చేసారు శనివారం దుండిగల్ మండలంలోని గండిమైసమ్మ గ్రామంలో గల మేకల వెంకటయ్య ఫంక్షన్ హాలు లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం ముఖ్య అతిథిగా విచ్చేసారు.ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ అవగాహన సదస్సులోరైతులు తెలిపిన సమస్యలకుఈ భూభారతి చట్టంలో పరష్కారం ఉంటుందని, భూభారతి పరిధిలో లేని సమస్యలకు తగు సూచనలు రెవెన్యూ అధికారులు ఇస్తారని అన్నారు. భూధాన్, ఇనాం చట్టాల ద్వారా కలిగే సమస్యల పట్ల సదస్సు ఏర్పాటు చేస్తామని రెవెన్యూ శాఖామాత్యులు చెప్పారని కలెక్టరు తెలిపారు. దాదాపు 20 నుండి 25 భూ చట్టాలు ఉన్నాయని, వాటన్నింటిని క్రోడీకరించి ఒక నూతన చట్టాన్ని తీసుకురావాలని రెవెన్యూ మంత్రి ఆలోచనలో ఉందన్నారు. రైతులకు, ప్రజలకు ఉపయోగపడేలా అన్ని చట్టాలను కలిపి సింగిల్ రెవెన్యూ చట్టం త్వరలోనే తేవడం జరుగుతుందన్నారు. ధరణి చట్టం లోరెవెన్యూ శాఖ చేతులు కట్టేసినట్టు అయిందని,ఈ భూభారతితో రైతుల, భూస్వాముల భూ సమస్యలు తీర్చే అధికారం రెవెన్యూ అధికారులకు ఈ చట్టంలో ఇవ్వడం జరిగిందన్నారు. రెవెన్యూ, జిహెచ్ఎంసి, హెచ్ఎండిఎ, హైడ్రా అన్ని శాఖల సమన్వయంతో ఎంక్రోచ్ మెంట్ సమస్యల పై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టరు తెలిపారు . ఈ సదస్సులో మీరు అందించిన భూభారతిలో తీరని సమస్యలను, సూచనలను ప్రభుత్వం దృష్టికి. తీసుకువెళతామని కలెక్టరు సూచించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు మాట్లాడుతూ రైతులకు ఆదరాబాదర అవసరం లేదని, మీ గ్రామాలలో ఏర్పాటు చేసే రెవెన్యూ సదస్సులలో మీ సమస్యలకు అపీలు చేసుకోవచ్చని, ఆ సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని అన్నారు. ధరణి వల్ల పిఓబి సమస్యలు చాలా ఉన్నాయని, భూభారతి చట్టంలో పిఓబి రద్దుచేసే అధికారం కల్పించడం జరిగిందన్నారు. ఈ భూభారతి చట్టంలో ప్రతి సంవత్సరం డిసంబర్ 31న ఆ సంవత్సరంలో జరిగిన మార్పులు, చేర్పులను ఆన్ లైన్ లో ప్రింట్ తీసి ప్రతి గ్రామ పంచాయతీ నోటీసు బోర్డులలో ప్రదర్శిస్తారని అందువల్ల మీకందరికి మీమీ భూముల రికార్డుల వివరాలు తప్పక తెలుస్తాయని అదనపు కలెక్టరు వివరించారు. గ్రామ పంచాయతీ అధికారులను నియమించి ప్రతి గ్రామంలోని చిన్న చిన్న సమస్యలను పరిష్కరించడమే కాకుండా ఏవైనా భూ వివాదాలు, తగాదాలు ఉంటే వాటిని తహాసీల్దార్ల దృష్టికి తీసుకువెళతారని తెలిపారు. ఈ సదస్సులో జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహాలు, జిల్లా గ్రంధాలయ సంస్థ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మల్కాజిగిరి ఆర్డిఓ శ్యాంప్రకాష్, దుండిగల్ తహాసీల్దారు మతిన్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో సహాయం చేసే శక్తి యాప్

ఏలూరు :నివాస్ న్యూస్ ప్రతినిధిఆపద సమయాలలో ఉన్న మహిళలువిద్యార్థులను బాలికలకు ఒక్క ఫోన్ కాల్తో పోలీసుల సహాయం అందే విధంగా ప్రభుత్వ శక్తి యాప్ను రూపొందించిందని దాన్ని వినియోగించి ఆపద సమయాలలో ప్రతి ఒక్కరు పోలీసుల సహాయాన్ని పొందవచ్చునని ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ నక్క సూర్యచంద్రరావు అన్నారు. ఏలూరు నగరంలోని ఒక ప్రైవేటు పోటీ పరీక్షల కోచింగ్ సెంటర్ లో శనివారంఆయన శక్తి టీంతోకలిసి అభ్యర్థులకు మహిళల భద్రతపై అవగాహన కల్పించారు. అంతేకాకుండా 112 కు ఫోన్ చేయడం ద్వారా మహిళల పురుషులైన ఆపదలో ఉంటే వారికి సహాయం అందుతుందని తెలియజేశారు. సైబర్ నేరానికి గురైనట్లయితే వెంటనే 19 30 నెంబర్ కు చెందిన సమాచారం ఇచ్చి వారు పోగొట్టుకున్న సొమ్మును అవకాశం ఉందని ఈ సందర్భంగా ఆయన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ తమ ఆండ్రాయిడ్ ఫోన్లో శక్తి యాప్ను ఇన్స్టాల్ చేసుకోవడం ద్వారాఆపదసమయాలలో ఈ యాప్ ని ఉపయోగించి ఏ సమయం అయినా సరే సహాయం పొందినందుకు అవసరం ఉందని వారికి తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వారంతా రాబోయే కాలంలో పోటీ పరీక్షలలో విజయం సాధించి ప్రభుత్వ కొలువులలో చేరి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు.తామే కాకుండా తమకు తెలిసిన వారికి కూడా ఈ యాప్ పై అవగాహన కల్పించాలని ఆయన వారికి సూచించారు.

# పాకిస్తాన్ వాళ్ల కోసం వెతుకుతుంటే బయటపడ్డ 400 మంది బంగ్లాదేశీయులు

గుజరాత్/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 26

పహల్గామ్ ఉగ్ర దాడి అనంతరం భారత ప్రభుత్వం పలు సంచలన నిర్ణయాలు తీసుకున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా పాకిస్తాన్ పౌరులను దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఇందులో భాగంగా అన్ని రాష్ట్రాల హెూమ్ శాఖలతో పాటు డీజీపీలకు.. అక్రమంగా భారత్ లో ఉంటున్న పాకిస్తాన్ పౌరులను గుర్తించి.. వెనక్కి పంపించాలని ఆదేశాలు అందాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు పాకిస్తానియులను గుర్తించే పనిలో పడ్డారు. ఈ క్రమంలో గుజరాత్ రాష్ట్రంలో ఊహించిన పరిణామం ఎదురైంది. ఈ రోజు ఉదయం 3 గంటల నుంచి అహ్మదాబాద్ క్రైమ్ బ్రాంచ్, SOG, EOW, జోన్ 6, ప్రధాన కార్యాలయాల బృందాలతో కలిసి, అహ్మదాబాద్ నగరంలో అక్రమంగా నివసిస్తున్న విదేశీ వలసదారులను పట్టుకోవడానికి కూంబింగ్ ఆపరేషన్ నిర్వహించింది. పాకిస్తాన్ పౌరుల కోసం నిర్వహించిన ఈ ఆపరేషన్ సమయంలో, 400 మందికి పైగా అనుమానాస్పద వలసదారులు బయటపడ్డారు. వీరంతా రాష్ట్రంలో నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి భారత పౌరులుగా కొనసాగేందుకు ప్రయత్నించారు. తాజా తనిఖీల్లో వారి బండారం బయటపడినట్లు అహ్మదాబాద్ క్రైమ్ బ్రాంచ్ డీసీపీ అజిత్ రాజియన్ తెలిపారు. వారిలో అత్యధికంగా బంగ్లాదేశ్ పౌరులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు.



అలాగే మిగిలిన వారి వద్ద ఎటువంటి డాక్యుమెంట్స్ లేకపోవడంతో వారిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఇదిలా ఉంటే కేంద్ర నిర్ణయంతో దేశ వ్యాప్తంగా ఉన్న ప్రధాన నగరాల్లో పాకిస్తానీయుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి.

# త్వరలో టి డబ్ల్యూ జే రాష్ట్ర మహాసభలు ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బానోతు వెంకట్ నాయక్....





హనుమకొండ జిల్లా 26 ఏప్రిల్ నివాస్ న్యూస్ ప్రతినిధి:– శనివారం కాకతీయ హెూటల్ లో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ముఖ్య కార్యకర్త సమావేశం హనుమకొండ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హుస్సేన్ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వెంకన్న నాయక్ పాల్గొని మాట్లాడుతూ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ త్వరలో రాష్ట్ర మహాసభలు జరుగుతుందని రాష్ట్రంలో ఉన్న ట్రైబల్ జర్నలిస్టులు అందరూ ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలలో గిరిజన జర్నలిస్టులకు ప్రత్యేకంగా గుర్తింపు ఇవ్వాలని వారికి సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలని. ఇప్పుడిప్పుడే మీడియా రంగం వైపు వస్తున్న ట్రైబల్ జర్నలిస్టులకు ప్రభుత్వం చేయూతని ఇవ్వాలని కోరారు. హరిత కాకతీయ లో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో పలు తీర్మానాలు చేసి రానున్న రోజుల్లో ట్రైబల్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని. ఐటీడీఏ ద్వారా ప్రతి గిరిజన జర్నలిస్టులకు ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్నటువంటి వారిని గుర్తించి వారికి సంక్షేమ పథకాలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వెనుకబడిన ప్రతి గిరిజన జర్నలిస్టుకు ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రానున్న రోజుల్లో రాష్ట్ర మహాసభలో పలు తీర్మానాలు వేసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తన్నట్లు రాష్ట్ర అధ్యక్షులు వెంకన్న నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ భగవాన్ నాయక్. రాష్ట్ర కోశాధికారి తేజావత్ బీముడు నాయక్. క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ ఏకాంబరం. మహిళా విభాగం కన్వీనర్ భూక్య సునీత నాయక్. కళ్యాణి. లావుడియా రాజు నాయక్.రాష్ట్ర ఉపాధ్యక్షులు లావుడియా రాము నాయక్. మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు తేజావత్ రవి నాయక్. ప్రధాన కార్యదర్శి బానోతు లక్ష్మణ్ నాయక్.

వర్కింగ్ ప్రెసిడెంట్ మహేందర్. ములుగు జిల్లా అధ్యక్షులు బానోత్ వెంకన్న. సునీల్ నాయక్. సుధాకర్ నాయక్. కురుస చంటి. చిరంజీవి. జనగామ జిల్లా అధ్యక్షులు అశోక్ నాయక్, కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రామ్ కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు బానోత్ నరసింహ భూక్యా మంగీలాల్ నరసింహ అజ్మీర వెంకటేష్ భూక్య మోహన్ నాయక్ లకావత్ సుమన్ నాయక్ బానోత్ రామన్న నాయక్, భూక్యా శ్రావణ్ నాయక్, ఇస్లావత్ నరేష్, దేవేందర్ రాజేందర్, వరంగల్ జిల్లా అధ్యక్షులు యాకుబ్ నాయక్, ప్రమోద్ నాయక్, బోడ శ్రీను, సుధాకర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# తండ్రిని కోల్పోయిన చిన్నారి సాత్విక కు బాసటగా నిలిచిన హరీశ్‌రావు

సిద్దిపేట జిల్లా నివాస్ న్యూస్ ఏప్రిల్ 26

తండ్రిని కోల్పయి పుట్టెడు దుఃఖంలో ఉన్న చిన్నారి సాత్వికకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు బాసటగా నిలిచారు. ఇటీవల సిద్దిపేటలో నిర్వహించిన విద్యార్థుల అవగాహన కార్యక్రమంలో విద్యార్థిని ఆవేదన విన్న హరీశ్ రావు సభా వేదిక పైనే కన్నీరు మున్నీరయ్యారు. అధైర్య పడవద్దని తాను అండగా ఉంటానని తల్లీబిడ్డలకు భరోసా ఇచ్చారు. అన్న మాట ప్రకారం నేడు ఆ తల్లీబిడ్డలను సిద్దిపేట క్యాంప్ ఆఫీసుకు పిలుచుకున్నారు. ఆప్యాయంగా పలకరిస్తూ వారితో కలిసి టిఫిన్ చేశారు. చిన్నారి ఆవేదన విని కరిగిపోయిన వ్యాపార వేత్త తిరుమల్ రెడ్డి ఆర్థిక సాయం చేసేందుకు ముందుకు రాగా, 2లక్షల చెక్కును హరీశ్ రావు తన చేతుల మీదుగా తల్లీబిడ్డలకు అందించారు. ఆర్థిక సాయం చేసి మానవత్వం చాటుకున్న తిరుమల్ రెడ్డిని హరీశ్‌రావు ప్రత్యేకంగా అభినందించారు. చిన్నారి భవిష్యత్తుకు తాను భరోసాగా ఉంటానని ఆవేదన చెందవద్దని హరీశ్ రావు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

భద్రంగా ఉండండి.. భవిష్యత్ లో ఎదగాలి అనే కార్యక్రమంలో సిద్దిపేట పట్టణానికి చెందిన నాగరాజు– విజయ దంపతుల కూతురు సాత్విక పాల్గొంది. కార్యక్రమంలో అమ్మానాన్నల గురించి వివరించే సమయంలో చిన్నారి సాత్విక స్టేజి మీదకు వచ్చి తనకు నాన్న లేడని చెప్పింది. అమ్మను ఎప్పుడూ ఇబ్బంది పెడుతున్నా అంటూ ఏడ్చేసింది. అది చూసి అక్కడే ఉన్న హరీశ్‌రావు చలించిపోయారు. తండ్రిని కోల్పోయి, తల్లిని ఇబ్బంది పెడుతున్నా అని ఆవేదనతో చిన్నారి చెప్పడంతో హరీశ్‌రావు మనసు కదిలిపోయింది. ఒక్కసారిగా కన్నీటి పర్యంతమయ్యాడు. ఆ చిన్నారిని దగ్గరికి పిలుచుకుని ఆత్మీయంగా ముచ్చటించారు. తన బాగోగులు తెలుసుకున్నారు. మీటింగ్ జరిగే సమయంలోనే హరీశ్ రావు మిత్రుని సహాయంతో హైదరాబాద్ కు చెందిన వ్యాపార వేత్త తిరుమల్ రెడ్డి చిన్నారి కుటుంబానికి అండగా ఉంటానని, తన వంతుగా 2లక్షలు సహాయం చేస్తా అని హరీశ్ రావుతో ఫోన్లో చెప్పారు.

ఈ క్రమంలోనే చిన్నారిని, ఆమె తల్లికి హరీశ్‌రావు ఫోన్ చేసి ఈ నెల 25వ తేదీన తన క్యాంపు కార్యాలయంలో టిఫిన్ చేసేందుకు రావాలని కోరారు. ఇచ్చిన



మాట ప్రకారం శుక్రవారం ఉదయం సిద్దిపేటలోని క్యాంప్ కార్యాలయంలో వారితో కలిసి హరీశ్‌రావు టిఫిన్ చేశారు. ఈ సందర్భంగా వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మంచిగా చదువుకోవాలి, భవిష్యత్తులో ఎదగాలని.. మంచి ఉ ద్యోగం సంపాదించి, మీ అమ్మను మంచిగా చూసుకోవాలని సూచించారు. అనంతరం రెండు లక్షల చెక్కును చిన్నారి తల్లికి అందజేశారు.

లక్కుఅమ్మను కష్ట పెట్టొద్ అమ్మ ప్రేమ గొప్పది

నువ్వు మంచిగా చదవడమే అమ్మకు ఇచ్చే గొప్ప సంతోషం

మళ్ళీ అమ్మను ఇబ్బంది పెడుతున్నావా ఇబ్బంది పెట్టొద్దు.. అమ్మ ప్రేమ చాలా గొప్పది అని హరీశ్ రావు చిన్నారి తో ఆత్మీయంగా చెప్పారు.. ఈ ప్రపంచంలో అమ్మ ప్రేమ ఎంతో గొప్పది అని.. నువ్ మంచి గా చదువు కొని మంచి ఉద్యోగం వచ్చిన సందర్భం అమ్మకు ఎంతో ఆనందం గా ఉంటుందని.. అమ్మకు నువ్వు ఇచ్చే గొప్ప బహుమానం అదేనన్నారు.. భవిష్యత్ లో చదువుకు అయినా ఇంకా ఏ ఇబ్బందులు ఉన్న నేను అండగా ఉంటానని భరోసానిచ్చారు..

# 48 గంటల్లో ఖాళీ చేయండి

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్26

పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌పై భారత్ కఠిన నిర్ణయాలు తీసుకుంది. పాకిస్థానీయుల వీసాలను రద్దు చేసింది. 48 గంటల్లో ఖాళీ చేయాలని కేంద్రం ఆదేశాలు ఇచ్చింది. అయితే మానవతా దృక్పథంతో వైద్య, దౌత్య మరియు దీర్ఘకాలిక వర్గాలకు కొంత మినహా యించింది. తాజాగా వారికి కూడా కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈనెల 29మంగళవారం వరకు మాత్రమే అన్ని రకాల వీసా చెల్లుబాటు అవుతోందని.. అనంతరం వీసా పని చేయదని.. తక్షణమే అన్ని రకాల వీసాలు రద్దు చేయబడిన కారణాన పాకిస్థానీయులు వెళ్లిపోవాలని కేంద్రం ఆదేశించింది. ఈ నెల 29 తర్వాత వీసాలు పని చేయవని ఢిల్లీ ప్రభుత్వం కూడా ప్రకటిం చింది. ఉద్రిక్తతలు మరింత తీవ్రం కావడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇక పాకిస్థానీయులకు కొత్త వీసాలు జారీ చేయబడ వని.. దయచేసి అధికారిక నోటిఫికేషన్ చదవాలని ఢిల్లీ ప్రభుత్వం పేర్కొంది. కేంద్ర నిర్ణయాన్ని ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా రీట్వీట్ చేశారు. 29లోపు వెళ్లకపోతే అవసరమైన చర్యలు ఉంటాయని రేఖా గుప్తా హెచ్చరించారు. పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత భారత్ కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. ఇప్పటికే సింధు జలాలు




నిలిపివేసింది. అనంతరం వీసాలను రద్దు చేసింది. అలాగే అటారీ–వాఘా సరిహద్దు మూసివేసింది. ఇలా ఒక్కొక్కటిగా కఠిన నిర్ణయాల దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. ఇక సరిహద్దుల్లో ఉగ్రవాదలు ఏరివేతను భారత సైన్యం చేపట్టింది.

# మత్స్యకారులకు ఎప్పుడూ అండగా నిలిచేది కూటమి ప్రభుత్వమే

ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 26

శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గం బోడగట్లపాలెంలో మత్స్యకారుల సేవలో కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో కలిసి మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ఎన్ని కష్టాలున్నా.. మత్స్యకారులకు ఇచ్చిన హామీ మేరకు వేట నిషేధ సమయంలో భృతి అందజేస్తున్నందుకు హృదయపూర్వక ధన్యవాదాలు. మత్స్యకార కుటుంబాలు మొదటి నుండి టీడీపీతోనే ఉన్నాయి. మత్స్యకారుల గురించి నిత్యం ఆలోచించే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. నాయకుడు మన చంద్రబాబు నాయుడు గారు మాత్రమే. మత్స్యకారులకు అండగా నిలవడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేసింది. వేట నిషేధ సమయంలో అందించే భృతి రూ.4000తో ప్రారంభించి నేడు ఏకంగా రూ.20 వేలకు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదే. సుమారు 1.30 లక్షల మందికి వేట నిషేధ భృతి అందించిన ఘనత మనదే. ఒకప్పుడు 50 సంవత్సరాలకే పెన్షన్ అందించాం. వలలు, పడవలు సహా అనేక రకాలైన పనిముట్లను మత్స్యకారులకు సబ్సిడీతో అందించాం. జీవో 217 రద్దు చేసి మత్స్యకారుల జీవనాన్ని కాపాడిన ఘనత మన ప్రభుత్వానిదే. జగన్ రెడ్డి ఐదేళ్లు మత్స్యకారులను మోసం చేశాడు. పథకాలన్నీ నిలిపివేసి, కేంద్ర ప్రభుత్వ నిధుల్ని కూడా దూరం చేసి దగా చేశారు. ఫిష్ ఆంధ్ర పేరుతో మత్స్యకారుల నిధుల్ని దోపిడీ చేశాడు. మత్స్యకారులకు గృహ నిర్మాణం కోసం అదనపు సాయం అందించిన



ఘనత మనదే. మత్స్యకారులకు మెరుగైన ఉపాధి కల్పించడమే లక్ష్యంగా కేంద్ర పథకాలు అన్నీ పునరుద్ధరిస్తున్నాం మత్స్యకారులకు అండగా నిలిచినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు గారికి మా మత్స్యకార కుటుంబాలు తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

# ఒకే రాష్ట్రం ఒకే గ్రామీణ బ్యాంకు అమలుకు ముహూర్తం ఖరారు

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 26

ఒకే రాష్ట్రం ఒకే గ్రామీణ బ్యాంకు విధానాన్ని ఈ ఏడాది మే ఒకటి నుంచి అమలులోకి రానున్నట్లు కేంద్ర ఆర్థికశాఖ వెల్లడించింది. ఇందుకు సంబంధించి టిఫికేషన్ విడుదల చేసింది. దాంతో 11 రాష్ట్రాల్లోని 15 ప్రాంతీ య బ్యాంకులను (ఆర్ ఆర్ బి) కన్సాలిడేట్ చేయనున్నది. ఈ జాబితాలో ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెం గాల్ సహా 11 రాష్ట్రాల్లోని 15 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల ఏకీకరణకు సంబంధించిన ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇది పూర్తయితే ఈ బ్యాంకుల సంఖ్య 43 నుంచి 28కి తగ్గనున్నది. వాస్తవానికి కేంద్ర ప్రభుత్వం 2004–05 ఆర్థిక సంవత్సరంలో ఆర్ఆర్‌బీల నిర్మాణాత్మక ఏకీకరణను మొదలుపెట్టింది. ఇందులో ఇప్పటి వరకు మూడు దశల్లో 2020–21 నాటికి ఆర్ఆర్‌బీల సంఖ్య 196 నుంచి 43కి తగ్గింది. ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ ప్రకారం.. ప్రాంతీయ గ్రామీ ణ బ్యాంకు చట్టం–1976 లోని సెక్షన్ 23%ూ% (1) ప్రకారం ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బీహార్, గుజరాత్, జమ్మూ కాశ్మీర్, కర్నాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఉన్న ఆర్ఆర్‌బీలు ఒకే సంస్థగా మారనున్నాయి. ఆంధ్రప్రదేలోని చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్‌లు.. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ విలీనం చేయబడి.. ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్‌గా మారతాయి. కొత్త బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో అమరావతిలో ఉండనుం డగా. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పాన్సర్ చేయనున్నది. యూపీలోని బరోడా యూపీ బ్యాంక్, ఆర్యవర్ట్ బ్యాంక్, ప్రథమ యూపీ గ్రామీణ బ్యాంక్ ఉ త్తర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్‌లో విలీనవుతాయి. ప్రధాన కార్యాలయం బ్యాంక్ ఆఫ్ బరోడా స్పాన్సర్‌షిప్ కింద లక్నోలో ఉంటుంది. పశ్చిమ బెంగాల్‌లో, బంగియా గ్రామీణ వికాస్, పశ్చిమ బెంగాల్ గ్రామీణ బ్యాంక్, ఉత్తరబంగా ప్రాంతీయ గ్రామీణ బ్యాంక్ విలీనం చేయబడి పశ్చిమ బెంగాల్ గ్రామీణ




బ్యాంక్‌గా మారుతాయి. ఇదే తరహాలో మిగతా ఎనిమిది రాష్ట్రాల్లోనూ ఆర్ఆర్‌బీలు విలీనమ వుతాయి. ఆర్ఆర్‌బీలో కేంద్రానికి 50శాతం వాటా ఉంటుంది. ప్రభుత్వ రంగ బ్యాంకులకు స్పాన్సర్ వాటా 35శాతం, రాష్ట్రాలకు 15శాతం ఉంటుంది. సవరించిన చట్టం ప్రకారం.. వాటాను తగ్గించిన తర్వాత కూడా.. కేంద్రం, స్పాన్సర్ బ్యాంకుల వాటా 51శాతం కంటే తక్కువ ఉండకూ డదు. బ్యాంకులకు రూ.2వేల కోట్ల మూలధనం ఉంటుంది. నోటిఫికేషన్ ప్రకారం, అన్ని ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులకు రూ.2వేల కోట్ల అధీకృత మూలధనం ఉంటుంది. ఇదిలా ఉండగా.. గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలు, కళాకారులకు రుణాలు, ఇతర బ్యాంకింగ్ సేవలు అందించేందుకు ఆర్ఆర్‌బీ యాక్ట్ కింద ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు ఏర్పాటు చేశారు. ఇందులో కేంద్రానికి 50శాతం, స్పాన్సర్ బ్యాంకులకు 30శాతం, రాష్ట్ర ప్రభుత్వాలకు 15శాతం వాటా ఉంటుంది. ప్రస్తుతం 26 రాష్ట్రంలో 43 ఆర్ఆర్‌బీలు ఉండగా.. ఈ సంఖ్య 28 తగ్గుతుంది.

# అమర్‌నాథ్ యాత్రపై క్లారిటీ ఇచ్చిన కేంద్రం



అమర్ నాద్/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 26

పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో జూలై 3 నుంచి ప్రారంభం కానున్న అమర్‌నాథ్ యాత్రపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. యాత్ర సజావుగా సాగేలా అన్ని చర్యలు తీసుకుంటామని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ స్పష్టం చేశారు. కాశ్మీర్ పర్యాటక కేంద్రంగా తిరిగి అభివృద్ధి చెందుతుందని, ఎవరు కాశ్మీర్ అభివృద్ధిని అడ్డుకోలేరని పేర్కొన్నారు. అలాగే ఉగ్రవాదులను ఆశ్రయించే వారిని గుర్తించి శిక్షిస్తామని చెప్పారు.

# ఆస్తి ఇవ్వలేదని తల్లిదండ్రుల హత్య



నివాస్ న్యూస్ ప్రతినిధి

పూసపాటిరేగ (విజయనగరం జిల్లా) : ఆస్తి కోసం కన్న కొడుకే తల్లిదండ్రులను ట్రాక్టర్‌తో ఢకొట్టి దారుణంగా హత్య చేసిన సంఘటన విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలం చల్లవానితోట పంచాయతీ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నడుపూరి కళ్లాలు గ్రామానికి చెందిన పాండ్రంకి అప్పలనాయుడు (55), జయమ్మ (53) దంపతులకు కుమారుడు రాజశేఖర్, కుమార్తె రాధ ఉన్నారు. వీరికి 80 సెంట్ల పొలం ఉంది. కుమార్తె రాధ భర్త అకాల మరణం చెందాడు. దీంతో తల్లిదండ్రులు తమకున్న 80 సెంట్ల భూమిలో 20 సెంట్లను కుమార్తెకు రాశారు. సోదరికి ఆస్తిలో వాటా ఇవ్వడం ఇష్టంలేని రాజశేఖర్ తల్లిదండ్రులపై కక్ష పెంచుకుని, రెల్లివలసలో అద్దె ఇంట్లో ఉంటున్నాడు.

## వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలకు రూ.2.25 కోట్లు

ఉంగుటూరు: నివాస్ న్యూస్ ప్రతినిధి అధునాతన పరికరాలతో వ్యవసాయం చేసి అధిక దిగుబడులు సాధించేందుకు జిల్లాకు రూ.2.25 కోట్లు నిధులొచ్చాయని జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి తెలిపారు. ఉంగుటూరు నియోజకవర్గంలో ఉంగుటూరు, నిడమర్రు, భీమడోలు మండలాల రైతులకు రాయితీపై మంజూరైన పరికరాలను శనివారం పంపిణీ చేశారు. ఎంఎల్‌ఏ పత్సమట్ల ధర్మరాజు నూతన క్యాంపు కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథి వెట్రిసెల్వి నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి ఎంఎల్‌ఏ ధర్మరాజు కోరిక మేరకు రూ.30 కోట్లు ఇచ్చామని, వాటిని సద్వినియోగ చేశారని అన్నారు. రైతుల సహకారంతో అధిక పంట దిగుబడులు సాధించి జిల్లాను దేశంలో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. వ్యవసాయ శాఖ జెడి హబీబ్ భాషా మాట్లాడుతూ ధాన్యం సేకరణలో లక్ష్యాన్ని దాటామని, అదనంగా 2.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు అనుమతులు వచ్చాయని తెలిపారు. కౌలురైతు సంఘం నాయకుడు కొర్ని అప్పారావు మాట్లాడుతూపరికరాలను భూయజమానులతోపాటు కౌలురైతులకు ఇస్తేనే ఉపయోగకరమన్నారు. నిడమర్రుకు చెందిన ఓ రైతు మాట్లాడుతూ పంట, మురుగు బోదెలు ఆక్రమణలతో పూడుకుపోయాయన్నారు. రాయితీపై ధాన్యం ఆరబోసే డ్రయ్యర్ ఇవ్వాలని రైతులుకోరారు.ధాన్యంఆరపెట్టేందుకు సామూహిక కళ్లాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని మరోరైతు చెప్పారు.

# అమరావతి ఆంధ్రప్రదేశ్ లో ఇక రేషన్ మాఫియా గుండెల్లో రైళ్లు పడిగెత్తనున్నాయి.

**రేషన్ మాఫియా పై సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం**

**రేషన్ మాఫియా పై ఇప్పటివరకు ఒక లెక్క ఇకనుంచి ఒక లెక్క**

**పేదల బియ్యం అక్రమంగా తరలిస్తే వారిపై రౌడీ షీట్ ఓపెన్ చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయం**

**అక్రమ రేషన్ బియ్యానికి ఫుల్ స్టాప్ పెట్టాలని ఆదేశించారు**




ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఆనందాన్ని హర్షకంఠంతో సీఎం చంద్రబాబు నాయుడు వారికి కృతజ్ఞతలు తెలుపుకున్నారు

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 26

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నట్లు తెలిస్తే వారిపై రౌడీషీట్ ఓపెన్ చేయాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. బరితెగించి పేద ప్రజలకు చెందవలసిన రేషన్ బియ్యంపై కోట్ల రూపాయలు కూడబెడుతున్న రేషన్ డాన్ లకు ఇక దబిడి దిబిడే అన్నట్లు సిఎం చంద్రబాబు తెలిపారు రేషన్ రాక్షసులకు సహకరించే అధికారులకు కూడా ఇక చుక్కలే అన్నట్లు సిఎం చంద్రబాబు నాయుడు హుకూం జారీ చేసిన అభిప్రాయానికి

# ప్రత్యక్ష ప్రసారాల వల్ల రక్షణ కార్యకలాపాలకు ముప్పుకేంద్ర సర్కార్

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 26

జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం లో ఉగ్రవాదులు చేసిన దాడిలో 28 మంది ప్రజలు ప్రాణాలు కోల్పో యారు. దీంతో భారత -పాకిస్థాన్ సరిహద్దు లో పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారుతున్నా యి. సరిహద్దు ప్రాంతాల్లో పాకిస్థాన్ కవ్వింపు చర్యల కు దిగుతుంది, భారత్ సై న్యం అందుకు తగ్గట్టుగానే దీటుగా బదులిస్తోంది. ఈ క్రమంలో దేశంలో మీడియాకు, సోషల్ మీడియా యూజర్లకు కేంద్ర ప్రభుత్వం కీలక సూచనలు చేసింది. సరిహద్దుల్లో పరిస్థితులు ఉద్రిక్తంగా ఉన్నందున మీడియా కవరేజ్ విషయంలో మోదీ ప్రభుత్వం పలు సూచనలు చేసింది. అదే టైంలో సోషల్ మిడియా యూజర్లు, ఇన్ఫ్లుయెన్సర్లకు కూడా ఇవి వర్తిస్తాయని తెలిపింది. పాకిస్థాన్ కవ్వింపు చర్యలు దిగుతున్న వేళ రక్షణ పరంగా ప్రభుత్వం కీలక మైన చర్యలు తీసుకుంటుం ది. వాటిని కవరేజ్ విషయంలో అత్యుత్సాహం చూపించొద్దని హితవు పలికింది. రక్షణ చర్యలను లైవ్ కవరేజ్ చేయొద్దని తెలిపింది. మీడియాకు పలు సూచనలు చేస్తూ కేంద్ర సమాచార ప్రసార శాఖ ఓ ప్రత్యేక ప్రకటన విడుదల చేసింది. జాతీయ భద్రత దృష్ట్యా, అన్ని మీడియా ప్లాట్ఫామ్లు, వార్తా సంస్థలు, సోషల్ మీడియా వినియోగదారులు రక్షణ కార్యకలాపాల ప్రత్యక్ష ప్రసారం చేయకూడదు.' అని పేర్కొంది. ఇలా చేయడం వల్ల దేశానికి సంబంధించిన కీలకమైన వ్యూహాత్మక నిర్ణయాలు శత్రువులు పసిగట్టే ప్రమాదం ఉంది. ఇక్కడ అధికారులకు, ప్రభుత్వానికి చిక్కులు వచ్చే ఆస్కారం ఉంది. అందుకే అలాంటి ప్రయత్నం చేయొద్దని కేంద్రం సూచించింది. జాతీయ భద్రత దృష్ట్యా రక్షణ కార్యకలాపాలు, భద్రతా దళాల చర్యలను ప్రత్యక్ష ప్రసారం చేయ కుండా ఉండాలని మీడియా ఛానెళ్లకు సూచనలు చేస్తూ ప్రకటన విడుదల చేసింది. జాతీయ భద్రత దృష్ట్యా, అన్ని మీడియా ప్లాట్ఫారమ్లు, వార్తా సంస్థలు , సోషల్ మీడియా వినియోగదారులు రక్షణ మరియు ఇతర భద్రతా సంబంధిత కార్యకలా పాలకు సంబంధించిన విషయాలను నివేదించే




టప్పుడు అత్యంత బాధ్యత వహించాలని, ప్రస్తుత చట్టాలు ,నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు అని పేర్కొన్నారు. ప్రత్యేకంగా రియల్-టైమ్ కవరేజ్, దృశ్యాల ప్రసారం, రక్షణ కార్యకలాపాలు సైన్యం కదలికలకు సంబంధించిన సమాచారం బహిర్గతం చేయొద్దని చెప్పింది. సున్నితమైన సమాచారాన్ని ముందస్తుగా బహిర్గతం చేయడం వల్ల అనుకోకుండా శత్రువులకు సహాయం చేసినట్టే అవుతుందని అన్నారు. దేశం ప్లాన్ను అమలు చేయడంలో ఇబ్బంది కలగడమే కాకుండా సైన్యం భద్రతకు ప్రమాదం కలిగించవచ్చు అని తెలిపారు. కార్గిల్ యుద్ధం, ముంబై ఉగ్రవాద దాడుల సమయం లో ఇలాంటి ఘటనలు ము ప్పు తెచ్చినట్టు మంత్రిత్వ శాఖ చెప్పుకొచ్చింది. 'అపరిమిత కవరేజ్ జాతీయ ప్రయోజనాలపై ఊహించని ప్రతికూల పరిణామాలను కలిగిం చిందని' ఆందోళన వ్యక్తం చేసింది. గత ఘటనలు బాధ్యతా యుతమైన రిపోర్టింగ్ ప్రాముఖ్యత గుర్తు చేస్తున్నాయి. కార్గిల్ యుద్ధం, ముంబై ఉగ్రవాద దాడులు (26/11), కాందహార్ హైజాక్ ఘటనల సమయంలో అపరిమిత కవరేజ్ ప్రతికూల పరిణా మాలకు కారణమైంది అని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

# నివాస్ న్యూస్ రిపోర్టర్ హేమశ్రీ పేరు మీద ఓ మొక్కను నాటిన కె ఎన్ రాజశేఖర్




నివాస్ న్యూస్ కొత్తగూడెం

నివాస్ న్యూస్ భద్రాద్రి జిల్లా ప్రతినిధి, ప్రకృతి హరిత దీక్ష సభ్యుడు హేమశ్రీ బాలు దంపతుల పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రకృతి హరిత దీక్ష భావితరాలకు రక్ష అంటూ ప్రకృతి హరిత దీక్ష అండ్ గ్రీన్ మోటార్ వెహికిల్ గార్డెన్ వ్యవస్థాపకులు,సింగరేణియన్, కె.ఎన్ రాజశేఖర్ స్థానిక రామాలయం ఆవరణలో కొబ్బరి మొక్కను నాటారు. ప్రజలందరూ తమ పుట్టినరోజు, పెళ్లిరోజు వేడుకల్లో,ఏదైనా శుభకార్యాలలో ఒక మొక్క నాటాలని అన్నారు

# పహల్గాం ఉగ్రదాడిషో క్యాన్సిల్ చేసిన శ్రేయా ఘోషల్



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 26

పహల్గాం ఉగ్రదాడిని సింగర్ శ్రేయా ఘోషల్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు సూరత్‌లో జరగాల్సిన షోను ఆమె రద్దు చేశారు. బాధితుల పట్ల తన సంతాపం తెలుపుతూ.. ఏప్రిల్ 27న జరగాల్సిన సంగీత ప్రదర్శనను నిలిపివేసినట్లు ప్రకటించారు. షోకు టికెట్లు కొనుగోలు చేసినవారికి పూర్తి రీఫండ్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. టూరిస్టులపై ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.

# తెలంగాణ చత్తీస్గడ్ సరిహద్దుల్లో మరో భారీ ఎన్ కౌంటర్

చత్తీస్ ఘడ్నివాస్ న్యూ స్

ఏప్రిల్ 26 చత్తీస్గడ్ రాష్ట్రంలో మరోసారి భారీ ఎన్కౌంటర్ జరిగింది, 28 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు తెలిసింది, తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దు కర్రెగుట్టలలో కేంద్ర పాలరామిలటరీ బలగాల నేతృత్వంలో కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతుంది. మావోయిస్టు మోస్ట్ వాంటెడ్ కీలక నేతలు హిడ్మా, దేవ టార్గెట్ గా ఐదు రోజులుగా ఈ కూంబింగ్ కొనసాగుతుంది. మూడు రాష్ట్రాల నుండి ఇరవై వేల మంది బలగాలు ఈ ఆపరేషన్ లో పాల్గొన్నాయి. అయితే, శనివారం ఉదయం కర్రెగుట్టలో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య భీకర కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో 28మంది మావోయిస్టులు మరణించా రని సమాచారం. అయితే, ఈ విషయంపై ఇంకా అధికారికంగా ధ్రువీకరణ కావాల్సి ఉంది. కర్రెగుట్టలో సుమారు వెయ్యి మంది మావోయి స్టులు ఉన్నట్లు సమాచా రం. దీంతో ఆ ప్రాంతంలో భద్రతా బలగాలు జల్లెడ పడుతున్నాయి. గుట్ట సమీపంలో గ్రామ ప్రజలు బయటకు రావొద్దని ఆంక్షలు విధించారు. రాత్రి పగలు అనే తేడా లేకుండా డ్రోన్ల సహాయంతో ఏజెన్సీని భద్రతాబలగాలు జల్లెడ పడుతున్నాయి. దీంతో ఎప్పుడు



ఏం జరుగు తుందోనని గిరిజనులు భయాందోళనకు గురవు తున్నారు. మూడు రాష్ట్రాల నుండి 20వేల మంది బల గాలు కర్రెగుట్టలో ఆపరేషన్ లో పాల్గొన్నాయి. వీరికి ఎనిమిది హెలికాప్టర్ల ద్వారా ఆయుధాలు, భోజనాలు, నీళ్ల సరఫరా చేస్తున్నారు. మరోవైపు మావోయిస్టు కదలికలను గుర్తించేందుకు ఏరియల్ సర్వే నిర్వహిస్తున్నారు. సమాచారాన్ని భద్రతా బలగాలు గోప్యంగా ఉంచుతున్నాయి. మరోవైపు మావోయిస్టులపై కాల్పులు నిలుపుదల చేయాలని నిరసనలు, ర్యాలీలు జరుగుతున్నా యి. కర్రెగుట్టలుపై కేంద్ర బలగాల దాడులు నిలిపి వేయాలని, బలగాలను వెనక్కి పిలవాలని, మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరపాలంటూ పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు ఖమ్మం జిల్లా కేంద్రంలోని పెవిలియన్ గ్రౌండ్ నుండి పాత బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. అయితే, శాంతిచర్చల లేఖలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించు కోవటం లేదని తెలుస్తోంది.

# టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో జి పి ఓపరీక్షల నిర్వహణ



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్, 26

రాష్ట్రంలో గ్రామీణ రెవెన్యూ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది. భూభారతి ఆర్వోఆర్- 2025 చట్టంలో పేర్కొన్న ట్టుగా విలేజ్ అడ్మినిస్ట్రేషన్ తప్పనిసరి. అందుకే గ్రామ పాలన అధికారుల జి పి ఓ,ఎంపిక ప్రక్రియను వేగవంతం చేశారు. పూర్వపు వీఆర్వోలు, వీఆర్ఏలకు పరీక్ష నిర్వ హించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పరీక్ష నిర్వ హణ కూడా పారదర్శకంగా ఉండాలని టీజీపీఎస్సీకి బాధ్యతలు అప్పగించినట్టు సమాచారం. ప్రతి జిల్లా కేంద్రంలోనూ పరీక్ష కేంద్రం ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇందుకు అనుకూలంగా ఉండే భవనాలను కూడా గుర్తించాలని అధికారులకు ఆదేశాలు అందాయి. వచ్చే నెల పదో తేదీన పరీక్ష నిర్వహించే చాన్స్ ఉంది. అయితే, తేదీల నిర్ణయాన్ని టీజీపీఎస్సీకే వదిలేశారు. రెవెన్యూ శాఖలో జీపీవో లుగా పని చేసేందుకు ఆసక్తి ఉన్న వారి నుంచి ఇప్పటికే దరఖాస్తులు స్వీకరించారు. రేపటితో అప్లికేషన్ల స్వీక రణ గడువు ముగియ నుంది.

# ఉపాధి హామీ చట్టంపై కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుదాం




నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా , మరికల్ పట్టణంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర విస్తృత సమావేశాల ఏప్రిల్ 26, 27 తేదీలలో జరుగుతున్న సందర్భంగా శనివారం జరిగిన బహిరంగ సభ లో పాల్గొన్న అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ , సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం , సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ , వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష ,కార్యదర్శులు జి. నాగయ్య , ఆర్ వెంకట్ రాములు పాల్గొని, ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకుందాయి- ఉపాధి చట్టంపై కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుదాం అని పిలుపునిచ్చారు.

# ఢిల్లీ ఎయిమ్స్ స్థాయిలో కెజిహెచ్ అభివృద్ధి : సిఎం చంద్రబాబు



నివాస్ న్యూస్ ప్రతినిధి

విశాఖపట్నం : దేశ రాజధాని ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) స్థాయిలో విశాఖలోని కింగ్ జార్జి హాస్పటల్ (కెజిహెచ్)ను అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఆంధ్ర మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో రూ.50 కోట్లతో నిర్మించిన సెంటినరీ భవనాన్ని శనివారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఆంధ్ర మెడికల్ కళాశాలకు ఎంతో మంచి పేరు ఉందని తెలిపారు. దీనిలో చదివిన సుమారు వెయ్యి మంది విద్యార్థులు విరాళాలు అందించి, అన్ని సదుపాయాలతో అద్భుతమైన భవనాన్ని నిర్మించడం అభినందనీయమన్నారు. ఇదే కళాశాలలో చదివిన మిగతా వైద్యులు వారిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కెజిహెచ్‌ను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా చేయాలనేది తమ ప్రభుత్వ ఆలోచనన్నారు. కెజిహెచ్‌కు లెవెల్ టు కేన్సర్ సెంటర్ మంజూరు చేసినట్టు తెలిపారు. ఆంధ్ర మెడికల్ కాలేజీ దేశంలోనే ఒక మోడల్ కాలేజీగా ఎదగాలన్నారు. అన్ని రంగాలలో టెక్నాలజీ ఎంతో పురోగతిని సాధిస్తోందని, ఆ మార్పులను వైద్య రంగంలో అమలు చేయాలని సూచించారు. నూతన పద్ధతిలో ఆన్‌లైన్ సేవలను ప్రవేశ పెడుతున్నట్టు తెలిపారు. ఈసరికే వాట్సాప్ గవర్నన్స్ ప్రవేశపెట్టి వెయ్యి రకాల సర్వీసులను అందుబాటులోకి తెచ్చామని, వైద్యులు టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సత్య కుమార్ యాదవ్, డాక్టర్ డోలా బాల శ్రీ వీరాంజనేయ స్వామి, వంగలపూడి అనిత, ఎంపీ ఎం.శ్రీ భరత్ పాల్గొన్నారు.

# పక్కింటి వివాహితపై అత్యాచారయత్నం, హత్యా. ఆపై తాను ఆత్మహత్య చేసుకున్న దుర్మార్గుడు






సిరిసిల్ల జిల్లా నివాస్ న్యూస్ ఏప్రిల్ 26

ప్రతిఘటించడంతో కొడవలితో నరికి వివాహితను హత్య. భయంతో తానూ ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామంలో రేఖ అనే వివాహితను నరికి చంపి, ఆత్మహత్య చేసుకున్న ఉల్లి శ్రీకాంత్ రేఖ ఒంటిపై పంటి గాట్లు రేఖ భర్త ఉద్యోగ నిమిత్తం దుబాయ్ లో ఉండగా.. ఇంటి పక్కనే ఉండే శ్రీకాంత్ ఇంట్లోకి వెళ్లిన రేఖ శ్రీకాంత్ భార్య పుట్టింటికి వెళ్లడంతో, రేఖపై అఘాయిత్యానికి పాల్పడిన శ్రీకాంత్ చెల్లి అని పిలిచే శ్రీకాంత్ ఇలాంటి అఘాయిత్యానికి పాల్పడడంతో గ్రామంలో ఉద్రిక్తత పోస్ట్ మార్టం నిమిత్తం రెండు మృతదేహాలను సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించిన పోలీసులు

# ఐదుగురు ఉగ్రవాదుల ఇండ్లు పేల్చివేత



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 26

భారత్ ఆర్మీ పాకిస్తాన్ ఉగ్రవాదులపై పంజా విసురుతోంది. ఈ విషయాన్ని అధికారులు శనివారం ప్రకటించారు పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి తర్వాత ఉగ్రవాదులను పట్టుకునేందుకు భద్రతా దళాలు గాలింపు ముమ్మరం లష్కరే తోయిబా ఉగ్ర ముఠాతో సంబంధం ఉన్న ఉగ్రవాదులు,అనుమానితుల కోసం తీవ్రంగా గాలింపు ఈ క్రమంలోనే భారత భద్రత దళాలు వారి ఇళ్లను వెతికి వాటిని ధ్వంసం చేస్తున్నాయి. జమ్మూకశ్మీర్ వ్యాప్తంగా శుక్రవారంరాత్రి ఐదుగురు ఉగ్రవాదుల నివాసాలను పేల్చేశాయి. కాగాఈ ఇల్లులు పుల్వామాలోని ఎసాన్ ఉల్ హక్, షోపియాన్‌లోని షబీర్ అహ్మద్ కుట్టే, కుల్గాంలోని జకీర్ గని ఇళ్లు అని తెలిపారు. అయితే శుక్రవారం ఉదయం ఆసిఫ్ షేక్, అదిల్ మహమ్మద్ ఇళ్లను కూల్చిన సంగతి తెలిసిందే.

# మహిళలకు స్వయం ఉపాధి శిక్షణలో భాగంగా కుట్టు మిషన్ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గోరంట్ల...





రాజమహేంద్రవరం జిల్లా: నివాస్ న్యూస్ ప్రతినిధి, ఏప్రిల్ 26, మహిళ సంరక్షణ ధ్యేయంగా వారికి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, అనేక సంక్షేమ కార్యక్రమాలలో మహిళలకు పెద్దపీట వేస్తుందని రూరల్ శాసనసభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. ఈరోజు కడియం మండల పరిషత్ కార్యాలయం నందు ఎం.పీ.పీ వెలుగుబంటి సత్యప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన కుట్టు మిషన్ (టైలరింగ్) కేంద్రాన్ని ఎమ్మెల్యే గోరంట్ల ప్రారంభించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ మహిళలందరికీ వృత్తి నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చి, వారి ఉపాధి మెరుగుపరచడంలో భాగంగా ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండలంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. కడియం మండలంలో 249 మంది లబ్ధిదారులను ఎంపిక చేశామని, వీరందరికీ 90 రోజులపాటు శిక్షణ ఇచ్చి శిక్షణ అనంతరం కుట్టు మిషన్ కూడా ఉచితంగా అందించడం జరుగుతుందని అన్నారు. ఒకప్పుడు మహిళ డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేసి వారికి స్వయం ఉపాధి కల్పించాలి అని లక్ష్యంతో డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసిన వ్యక్తి అన్న ఎన్టీఆర్ అని, ఆ తరువాత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు డ్వాక్రా గ్రూపులకు ఎంతో ప్రోత్సాహాన్ని అందించి మహిళలు స్వయం ఉపాధితో జీవించే విధంగా ఎన్నో కార్యచరణలు చేశారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా మహిళ సంఘాల వారికి ఎంతో చేయూతనిస్తుందని, 10 లక్షల వరకు బ్యాంకు రుణాలు అందించి వారి అభ్యున్నతికి ఎంతో దోహదపడుతుందని, మహిళలు సొంతంగా ఉపాధి పొందడంతో పాటు మరి కొంతమందికి ఉపాధి కల్పిస్తున్నారని అన్నారు. ఈ కేంద్రం నందు ట్రైనింగ్ తీసుకుంటున్న వారందరూ వృత్తి నైపుణ్యాన్ని బాగా పెంపొందిచుకోవాలని, సొంతంగా ఉపాధి పొందే విధంగా శిక్షణ శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి మాట్లాడుతూ ఇంటికి పరిమితమైన మహిళలను ఈరోజు సమాజంలో స్వయం ఉపాధి సంపాదించుకునే విధంగా మనకి అవకాశాన్ని కల్పించిన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అని, ఆనాటి దీపం పథకం మొదలు ఈనాటి వరకు మహిళా పక్షపాతిగా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్, మండల తెదేపా అధ్యక్షులు వెలుగుబంటి రఘురాం, వైస్ ఎంపీపీ పంతం గణపతి, మార్గాని సత్యనారాయణ, అన్నందేవుల చంటి, బోడపాటి గోపి, ముద్రగడ జమ్మి, ప్రత్తిపాటి రామారావు చౌదరి, చెల్లుబోయిన శ్రీనివాస్, పాఠంశెట్టి రాంజీ, చెక్కపల్లి మురళీకృష్ణ, ఏపీఎం నాగలక్ష్మి, బొరుసు సుబ్రహ్మణ్యం, కలిదిండి గోవిందు, ఆదిమూలం సాయిబాబా, వాసంశెట్టి నాగబాబు, సురపురెడ్డి జానకిరామయ్య, జల్ది కృపారావు, గుత్తుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఒక ఆత్మీయుడిని కోల్పోయాము

## మాజీ కౌన్సిలర్ తాతరాజు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే అంజిబాబు



భీమవరం :నివాస్ న్యూస్ ప్రతినిధి ఏప్రియల్ 26, భీమవరం జనసేన నాయకులు మాజీ కౌన్సిలర్ గాదిరాజు సుబ్రహ్మణ్యం రాజు (తాతరాజు) కుటుంబ సభ్యులను శనివారం రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) పరామర్శించారు. ఒక ఆత్మీయుడిని కోల్పోయామని, , ఆయన భౌతికంగా లేకపోయినా అందరి మధ్యలో ఎప్పటికీ ఉంటారని, తాతారాజు జనసేన పార్టీకి అందించిన సేవలు ఎనలేనివని, ఆయన లేకపోవడం తీరని లోటని ఆయనకు నివాళిలర్పించారు. టీడీపీ రాష్ట్ర కోశాధికారి మెంటే పార్ధసారధి, పొత్తూరి బాపిరాజు, సతీష్, తాతరాజు కుటుంబ సభ్యులున్నారు.

# జెఈఈ మెయిన్స్ లో ప్రతిభ చాటిన విద్యార్థులకు ఎమ్మెల్యే అంజిబాబు అభినందనలు







భీమవరం: .నివాస్ న్యూస్ ప్రతినిధి ఏప్రియల్ 26, కష్టపడి ఇష్టపడి చదివితే అన్ని రంగాల్లోనూ ప్రతిభ కనబరచవచ్చునని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. జెఈఈ మెయిన్స్ – 25 ఆలిండియా స్థాయిలో ప్రతిభ చాటిన భీమవరం తిరుమల విద్య సంస్థల విద్యార్థులను ఎమ్మెల్యే అంజిబాబు శనివారం వారి క్యాంప్ కార్యాలయంలో అభినందించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ఆలిండియాలో 1000 లోపు ర్యాంకులు 7 గురు విద్యార్థులు, 2000 లోపు ర్యాంకులు 12 మంది, 5 వేలు లోపు 20 మంది, 10 వేలు 46 మంది, 15 వేల లోపు 71 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించడం మన జిల్లాకే గర్వకారణమని అన్నారు. విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్ సాయిరాజు మాట్లాడుతూ జెఈఈ మెయిన్స్ లో తమ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారని, 160 మంది విద్యార్థులు 35 వేల లోపు ర్యాంకులు సాధించారని, డి సుశాంత్ 276 ర్యాంక్, పిఎస్ వర్మ 337 ర్యాంకు సాధించారని తెలిపారు. ప్రతిభ చాటిన విద్యార్థులను ఎమ్మెల్యే అంజిబాబు అభినందించారు. ఏవో రంగ శ్రీనివాస్, చెరుకువాడ రంగసాయి పాల్గొన్నారు. పదో తరగతి ప్రతిభవంతులను అభినందించిన ఎమ్మెల్యే అంజిబాబు : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన భీమవరం భాష్యం స్కూల్ విద్యార్థులను ఎమ్మెల్యే అంజిబాబు అభినందించారు. మేడపాటి శ్రేష్ట 595, ఎం ఖ్యాతిశ్రీ 595, కొక్కిరిగడ్డ రితేష్ లార్సన్ 593, సంక వెంకట సాత్విక్ 593, అంగర మనోజ్ఞ, నిమ్మితి మరత అభిషేక్త 590 మార్కులతో ప్రతిభ కనబరచడం అభినందనీయమని అన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ హనుమంత్ రావు, జోనల్ ఎడ్యుక్యూటివ్ ఆఫీసర్ శ్రీమాన్ నారాయణ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. శ్రీవిద్య విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే అంజిబాబు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ చాటిన భీమవరం శ్రీవిద్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులను ఎమ్మెల్యే అంజిబాబు అభినందించారు. కార్యక్రమంలో కోళ్ల నాగేశ్వరరావు, సూరిశెట్టి కల్పన, కొప్పినిడి శ్రీను, రెడ్డి సత్తిబాబు, లక్ష్మి భవానీ, ఆకుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చెర్వులు కప్పేస్తున్నారు... చర్యలు తీసుకోవాలని డిమాండ్



అంబేద్కర్ కోనసీమ జిల్లా: మండపేట నియోజకవర్గం నివాస్ న్యూస్ ప్రతినిధి ఏప్రిల్:26,.సుప్రీంకోర్టు తీర్పు, చెరువుల పరిరక్షణ చట్టాలను అడ్డం పెట్టుకుని చెరువు చుట్టూ పూరిపాకలు వేసుకుని దశాబ్దాల కాలంగా జీవిస్తున్న నిరుపేదలను అన్యాయంగా ఖాళీ చేయించడమే కాకుండా ఆ చెరువు సమీపంలోని మరో చెరువును స్వలాభం కోసం కప్పెట్టేయడం దారుణమని ఏడిద పంచాయితీ వార్డు సభ్యుడు వాసిరెడ్డి అర్జున్ అన్నారు. ఏడిదలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ఎదురుగా ఉన్న చెరువు గట్టు చుట్టూ దాదాపు 40 సంవత్సరాలకు పైగా స్థిర నివాసం ఏర్పరచుకుని 36 కుటుంబాలు జీవిస్తున్నాయన్నారు. అయితే గ్రామంలోని కొంతమంది వ్యక్తులు ఆ చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, పార్క్ అభివృద్ధి పేరుతో నిర్ధాక్షిణ్యంగా చెరువును ఆనుకుని ఉన్న ఇళ్లను కూల్చివేశారని తెలిపారు. వారికి నష్టపరిహారంగా గ్రామంలోని వేరొక ప్రదేశంలో ఇల్లు నిర్మించి ఇస్తామని చెప్పారని, అయితే అది నేటికీ కార్యరూపం దాల్చలేదన్నారు. అప్పటినుంచి బాధితులు నిరాశ్రయులు గానే మిగిలిపోయారని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే చెరువు పరిరక్షణ కోసం పాటుపడుతున్నామని చెప్పిన వ్యక్తులే పక్కనే ఉన్న మరొక చెరువును ఏ చట్టాన్ని అడ్డం పెట్టుకుని కప్పెడుతున్నారో చెప్పాలన్నారు. పేదల ఇళ్ళను కూల్చడానికి ఉపయోగించిన చట్టాలు ఇంకో చెరువుకు వర్తించవా అని ప్రశ్నించారు. గ్రామంలో అనేక అక్రమాలు జరుగుతుంటే అధికారులు చోద్యం చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆక్రమణకు గురి అవుతున్న ఆ చెరువును కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అధికారులు చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో తాను న్యాయం పోరాటానికి దిగుతామని హెచ్చరించారు

# హైడ్రో పవర్ ప్లాంట్లు నిర్మాణంతో ఆదివాసీ హక్కుల ఉల్లంఘన



అనకాపల్లినివాస్ న్యూస్ ప్రతినిధి రాష్ట్రంలో న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ (ఎన్.ఆర్.ఇ.డి.సి.ఎ.పి) ద్వారా 7,400 మెగావాట్ల సామర్థ్యంతో పంప్ట్ స్టోరేజి పవర్ ప్రాజెక్టులకు 2019 నుండి 2025 మధ్య రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. ఉత్తరాంధ్ర ఏజెన్సీ, ప్రాంతాలలో రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లోని ఆదివాసీలను, ఇతర పేదలను వారి ఆవాసాల నుంచి వెళ్ల గొట్టేందుకు తీవ్ర మైన ప్రయత్నం చేయడం దారుణమన్నారు. చింతలపూడి మారిక గ్రామాలను కాలి చేయించే పని అదాని మనుషులు ఉన్నారని దీన్ని ప్రతిఘటించక తప్పదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి వెంకన్న పేర్కొన్నారు. శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు.

హైడ్రో పవర్ ప్రాజెక్టులు సామర్థ్యం–దాని కేటాయింపులు

పార్వతీపురం మన్యం జిల్లాలో సాలూరు మండలంలో కురుకుట్టి పి.ఎస్.పి (1,200 మెగావాట్లు), పాచిపెంట మండలంలో కర్రివలస పి.ఎస్.పి (1,000 మెగావాట్లు) ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అనంతగిరి మండలంలోని పెదకోట పి.ఎస్.పి 2024 ఆగస్టులో దాని సామర్థ్యాన్ని 1,500 మెగావాట్లు నుండి 1,800 మెగావాట్లకి పెంచింది. నవయుగ కంపెనీకి గుజ్జిలి పి.ఎస్.పి (1,500 మెగావాట్లు), చిట్టాంపాడు పి.ఎన్.పి (800 మెగావాట్లు) కేటాయించారు. షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్‌కు చింతపల్లి, కొయ్యూరు మండలాల్లోని యర్రవరం పి.ఎన్.పి (1,200 మెగావాట్లు) వేపాడ మండలం మారిక దేవరాపల్లి మండలం చింతలపూడి పంచాయతీ శారదా నదిపైన కేటాయించారు. 1/70 చట్టాన్ని, ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో వర్తించే వివిధ రాజ్యాంగ నిబంధనలను బహిరంగంగా ధిక్కరిస్తూ ఈ ప్రాజెక్టులకు అనుమతించిన తీరు తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని తెలిపారు. వీటిలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీల షెడ్యూల్డ్ ప్రాంతాలకు పొడిగింపు నియమాలు (పెసా), అటవీ హక్కుల చట్టం (ఎఫ్.ఆర్.ఏ) ఉన్నాయి. ముఖ్యంగా పెసా లోని సెక్షన్ 5 ప్రకారం ఏదైనా భూసేకరణకు ముందు, ప్రభుత్వం వివరణాత్మక ప్రాజెక్ట్ సమాచారాన్ని మండల ప్రజా పరిషత్‌కి సమర్పించాలి. ఈ సమాచారంలో సమగ్ర ప్రాజెక్ట్ రూపురేఖలు, సామాజిక ప్రభావాలు, భూసేకరణ ప్రత్యేకతలు, కొత్త స్థిర నివాసుల గురించి సమాచారం, వారి తెగలపై సామాజిక ప్రభావం, ప్రభావిత వర్గాలకు ప్రతి పాదిత పరిహారం వంటివి ఉండాలి. అప్పుడు ఎంపిపి చట్ట బద్ధంగా ప్రభావిత గ్రామ పంచాయతీ, గ్రామ సభలతో సంప్రదించి వారి అంచనాలు, సిఫార్సులను సేకరించాలి. ఈ సంప్రదింపుల తర్వాత, ఎం.పి.పి ఈ సిఫార్సులను ఏకీకృతం చేసి, భూసేకరణ అధికారికి తుది సిఫార్సును సమర్పించాలి. వారు ఈ సిఫార్సులకు కట్టుబడి ఉండాలి. లేదా తేడా చేస్తే వివరణాత్మక రాతపూర్వక సమాధానం అందించాలి. ఎఫ్.ఆర్.ఏ లోని సెక్షన్ 6, వ్యక్తిగత, కమ్యూనిటీ అటవీ హక్కులను నిర్ణయించే ప్రక్రియను ప్రారంభించడానికి, పర్యవేక్షించడానికి గ్రామసభను ప్రాథమిక అధికారంగా స్పష్టంగా పేర్కొంటుంది. అటవీ భూమిని లేదా అటవీ నివాసుల హక్కులను ప్రభావితం చేసే ఏదైనా ప్రాజెక్ట్ ప్రారంభం నుండే గ్రామసభ పాల్గొనాలని ఎఫ్.ఆర్.ఏ నిర్దేశిస్తుంది. అంతేకాకుండా, ఎఫ్.ఆర్.ఏ లోని సెక్షన్ 4(డి) కమ్యూనిటీ అటవీ వనరులను నియంత్రించడానికి, వన్యప్రాణులు–జీవవైవిధ్య రక్షణకు సంబంధించి నిర్ణయాలు తీసుకోవడానికి గ్రామసభ అధికారాన్ని బలోపేతం చేస్తుంది. ఆదివాసీ తెగలు, కంపెనీలైన వాటాదారులు ఈ నిర్ణయాలకు కట్టుబడి ఉండాలని నిర్దేశిస్తుంది. ఈ సంప్రదింపుల ప్రక్రియను దాటవేశారు. ఈ పి.ఎస్.పి లకు సంబంధించి, ఎటువంటి సమాచారం అందించబడలేదు. ఎటువంటి చర్చ జరగలేదు. పారదర్శకత లేదు. ఈ ప్రాంతాల్లోని ఆదివాసీలకు ఉద్దేశపూర్వకంగా దీన్ని గోప్యంగా ఉంచారు. ఆదివాసీ తెగల నుండి సంప్రదింపులు, సమ్మతి లేకపోక పోయిన,షెడ్యూల్డ్ ప్రాంతాలలో భూమిని లీజుకు ఇవ్వడం ఆంధ్రప్రదేశ్ భూ బదిలీ నియంత్రణ (ఎల్.టి.ఆర్) చట్టం ద్వారా నిషేధం. షెడ్యూల్డ్ ప్రాంతాలలో ప్రైవేట్ సంస్థలు ప్రాజెక్టులను చేపట్ట లేవని సుప్రీంకోర్టు 1997 సమతా కేసులో పేర్కొంది. అంతే కాకుండా, ఇది చట్టబద్ధమైన అవసరం అయినప్పటికీ, గిరిజన సలహా మండలి (టి.ఎ.సి)లో ఈ ప్రాజెక్టులపై చర్చ, ముందస్తు సంప్రదింపులు జరపడానికి ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇప్పటికీ టి.ఎ.సి ని నియమించలేదు. ఈ ఏడు ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ వల్ల కలిగే భారీ స్థానభ్రంశం గురించి, ఆదివాసీ తెగ వర్గాల జీవనోపాధిని కోల్పోయే అవకాశం గురించి ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తుంది. అటవీ, వ్యవసాయ భూమి సేకరణ.యర్రవరం ప్రాజెక్టుకు అత్యధికంగా 735.63 ఎకరాలు, తరువాత గుజ్జిలి 673.13 ఎకరాలు, పెదకోట 499.44 ఎకరాలు, కురుకుట్టి 422.99 ఎకరాలు, కర్రివలస 377.99, చిట్టంపాడు 500 ఎకరాలు మారిక చింతలపూడి 650ఎకారాలు అవసరం. మొత్తం ఉద్దేశించిన భూ సేకరణకు ప్రభుత్వ ప్రణాళిక సిద్ధం చేసింది. కానీ వాస్తవానికి సుమారు పది వేల ఎకరాల అటవీ, వ్యవసాయ భూమికి నష్టం జరిగే అవకాశం ఉందని ఆదివాసీ తెగలు అందోళన చేస్తున్నాయి. భూసేకరణ సమస్యకు మించి, స్థానిక నీటి వనరులపై ప్రాజెక్టులు ఆధారపడటం వలన నీటి భద్రత గురించి, ఈ వనరులపై ఆధారపడిన ఆదివాసీ తెగలు, దిగువ కోణం రైవాడ లాంటి బారి ప్రాజెక్టు క్రిందన ఉన్న వేలాది ఎకారాలు ఆయకట్టు రైతులపై దాని సామాజిక ప్రభావం గురించి తీవ్రమైన ఆందోళనలు తలెత్తాయి. వీటిని నిలుపుదల చేయకపోతే బావితరాలకు తీవ్రమైన ప్రమాదం ఎర్పడుతుందని తెలిపారు, చింతలపూడి మారిక మధ్యలో అదాని గ్రూపు సంస్థలు మారిక చింతలపూడి గ్రామాలను కాలిచెయించే ప్రయత్నం ముమ్మరం చేశాయి.

# మత్స్యకారుల సంక్షేమ కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్





రేపల్లె నివాస్ న్యూస్ ప్రతినిధి బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గం నిజాంపట్నం మండలం కొత్తపాలెం ఫిష్ లాండింగ్ సెంటర్ వద్ద మత్స్యకారుల వేట నిషేధ భృతి పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి మాట్లాడుతూ మత్స్యకారులు ప్రాణాల సైతం లెక్కచేయకుండా కష్టపడి జీవిస్తూ ఉంటారని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్ళుగా భావించి అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని ఆయన చెప్పారు. ఎన్నికల సమయంలో మత్స్యకారులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీల మేరకు మత్స్యకారుల వేట నిషేధ వృత్తిని రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు పంపిణీ చేయడానికి చర్యలు తీసుకు న్నారని ఆయన అన్నారు. మత్స్యకారులకు అవసరమైన వలలు, బోట్లు, మోటార్ సైకిళ్లు వాహనాలను సబ్సిడీ క్రింద మంజూరు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. సముద్రంలో చేపలు పొదుగు కాలంలో మత్స్యకారులకు పని లేని కారణంగా వారి జీవనోపాధి దెబ్బతి నకుండా నిషేధ కాలంలో ఏప్రిల్ 15 నుండి జూన్ 16వ తేదీ వరకు 61 రోజుల పాటు వేట నిషేధ కాలంగా ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని ఆయన చెప్పారు. సముద్రంలో వేటకు వెళ్లకుండా మత్స్యకారులకు 61 రోజులకు కలిపి 20 వేల రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని ఆయన తెలియ జేశారు. ఆక్వా రంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని ఆయన చెప్పారు. నిజాంపట్నం దిండి ప్రాంతాన్ని టూరిజం కేంద్రంగా ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు ప్రతినెల పెన్షన్లు 1వ తేదీన లబ్ధిదారుల ఇంటికెళ్లి ఉద్యోగులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. మహిళలకు సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. కొత్తపాలెం గ్రామంలో అన్న క్యాంటీన్ ను ఏర్పాటు చేయడం కోసం చర్యలు తీసు కుంటామన్నారు. కొత్తపాలెం గ్రామంలో జెట్టిను అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. కొత్తపాలెం గ్రామంలో మత్స్యకా రులకు వైద్యసహాయం అందించడానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి త్వరలో చర్యలు తీసుకుంటా మని ఆయన చెప్పారు. కొత్తపాలెం గ్రామంలో మంద బయలు పోరంబోకు భూముల్లో గృహాలు నిర్మించుకున్న వారికి త్వరలో నివేశ స్థల పట్టాలు పంపిణీ చేస్తామని ఆయన సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ మత్స్యకారులు వేట నిషేధ కాలం భృతిని సద్వినియోగం చేసు కోవాలని ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మత్స్యకార వేట నిషేధకాల భృతిని శ్రీకాకుళంజిల్లా ఎచ్చెర్ల నుండి ప్రారంభిస్తు న్నారని ఆయన చెప్పారు. సముద్రంలో మత్స్యకారుల వేట నిషేధ కాలంరెండు నెలలు ప్రభుత్వం ప్రకటించిందని ఆయన చెప్పారు. సముద్రంలో చేపలు గుడ్లు పొదుగు కాలంగా ప్రభుత్వం ప్రకటించిందని ఈ సందర్భంగా మత్స్యకారులు ఎవరు కూడా సముద్రంలో వేటకు వెళ్ళకూడదని ఆయన చెప్పారు. ప్రభుత్వం మత్స్యకారుల కుటుంబాలకు రెండు నెలల కాలానికి 20వేల రూపాయలు వంతున ఇస్తుందని ఆయన చెప్పారు. నిజా%శీ%పట్నంలో ఫిషింగ్ హార్బర్ ను అభివృద్ధి పనులు జరుగు తున్నాయని ఆయన అన్నారు. నిజాంపట్నం మడ అడవుల ప్రాంతాలను పర్యాటక కేంద్రంగా తయారు చేయడానికి చర్యలు తీసు కుంటామని ఆయన చెప్పారు. కొత్తపాలెం గ్రామంలో 300 ఎకరాల మంద బయలుఫోరంబోకు భూములు ఉన్నాయని వాటిని పరి శీలించడానికి బృందాలను ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు.

కొత్తపాలెం గ్రామంలో వ్యాన్ పిక్ ల్యాండ్ లేని భూము లను 22( ఏ) నుండి తొలగించడానికి తీసుకుంటామని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లాకు చెందిన 12వేల671 మంది మత్స్యకారులకు 25 కోట్ల 34 లక్షల 20వేల రూపాయల మెగా చెక్కును లబ్ధిదారుల కు రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాస్ నాయక్ ,జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ ,జిల్లాపౌర సరఫరాలశాఖ అధికారి విలియమ్స్, జిల్లా గ్రామీణఅభివృద్ధిశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, నిజాంపట్నం జడ్పీటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య . మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ. పశ్చిమ డెల్టానీటి సంఘ చైర్మన్ పంతాన్ని మురళి, స్థానిక గ్రామ సర్పంచ్ తదితరులు పాల్గొ న్నారు.

# పహల్గామ్‌లో ఉగ్రదాడులు అమానుషం

గుంటూరు : నివాస్ న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 26. కాశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడులకు నిరసనగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ప్రదర్శనలు చేపట్టారు. ఇందులో భాగంగా గుంటూరు బ్రాడీపేటలోని ఆ పార్టీ కార్యాలయం వద్ద కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలపడంతోపాటు మృతులకు నివాళులు అర్పించి, వారి కుటుంబాలకు సానుభూతిని ప్రకటించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు, నగర కార్యదర్శి కె.నళినీకాంత్ మాట్లాడుతూ పర్యాటకులపై విచక్షణా రహితంగా కాల్పులు జరిపి 28 మందిని అమానుషంగా చంపటం దుర్మార్గమన్నారు. ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలన్నారు. పర్యాటకులకు భద్రత కల్పించటంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం కనిపిస్తోందని చెప్పారు. ఇలాంటి సమయంలో ఐక్యంగా ఉగ్రవాద శక్తులు పాల్పడే చర్యలకు వ్యతిరేకంగా అందరూ ఖండించాలని అన్నారు. కార్యక్రమంలో ఎల్ఐసి యూనియన్ నాయకులు వివికె.సురేష్, మెడికల్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ నాయకులు షేక్.అబ్దుల్ సలీం, జెవివి నాయకులు జి.వెంకటరావు, ఐద్వా నగర కార్యదర్శి ఎ.కళ్యాణి మాట్లాడారు. ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ బాషా, ఖాశిం వలి, బి సత్యనారాయణ, షేక్ ఖాశిం షహీద్ పాల్గొన్నారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో బ్రాడీపేటలోని సంఘ కార్యాలయం నుండి లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఉగ్రదాడిలో మరణించిన వారికి కొవ్వొత్తులు వెలిగించి నివాళు లర్పించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖర్‌రావు, ఎం.కళాధర్ మాట్లాడుతూ అన్ని మతాల సారం సాటి మతాలను ప్రేమించటమేనని, ఇటువంటి దాడులు సరికాదని అన్నారు. ఉగ్రవాదం, మతోన్మాదం నశించాలన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శాంతిని కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు సిహెచ్.ఆదినారాయణ, జి.వెంకటేశ్వరరావు, ఎం.గోవిందు, ఎమ్‌డి.షకీలాబేగం, ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.కోటిరెడ్డి, కె.ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు. కుంచనపల్లిలో సిపిఎం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ చేశారు. గాంధీ బొమ్మ సెంటర్ వద్ద నిరసనకు ఎన్.కిషోర్‌బాబు అధ్యక్షత వహించగా సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజి మాట్లాడుతూ భద్రతా వైఫల్యం కారణంగా జరిగిన దాడిని ఏ ఒక్క మతానికో పులమకుండా దాడికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. 370 ఆర్టికల్ రద్దు తర్వాత కేంద్ర ప్రభుత్వం జమ్మూ కాశ్మీర్లో రాష్ట్రం హక్కును హరించే విధంగా వ్యవహరించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సిపిఎం మండల కార్యదర్శి పి.కృష్ణ, ఎ.రంగారావు,



కె.వెంకటేశ్వరరావు, ఎ.సుధాకర్, టి.శ్రీనివాసరావు, కె.పెద్ద వెంకటేశ్వరరావు, ఎస్.రవికిషోర్, సిహెచ్.మస్తాన్, కె.శ్రీనివాసరావు, కె.యశోద, మహేష్, గుణశేఖర్ పాల్గొన్నారు. తాడేపల్లి : బోసుబొమ్మ సెంటర్, సుందరయ్య నగర్‌లో సిపిఎం నిరసన ప్రదర్శన చేపట్టగా నాయకులు వి.దుర్గారావు, ఎస్.గిరిజ మాటాడుతూ ఉగ్రవాదానికి కులం, మతం అడ్డు రావని, అయితే దీన్నికూడా బిజెపి తన సోషల్ మీడియా ద్వారా మతం రంగు పులుముతోందని విమర్శించారు. మృతుల కుటుంబాలకు రూ.50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఎం పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, నాయకులు వెంకటరెడ్డి, కె.మేరీ, ఎమ్‌డి బాబ్జి, బి.దశరథరామిరెడ్డి, బి.గోపిరెడ్డి, కె.బాబురావు, ఎన్.దుర్గారావు, ఆర్‌వి రాఘవయ్య, ఐ.ఇసాక్, పి.లక్ష్మణరావు బి.రామారావు, కె.ప్రభాకర్‌రావు, కొండబాబు, డాన్స్ మాస్టర్ చందు, ఎస్‌కె బాష, కె.విజయలక్ష్మి, రమ, బుల్లెమ్మాయి, జ్యోతి, భ్రమరాంబ, అంజలి పాల్గొన్నారు. నకరికల్లు : మండలంలోని చేజర్లలో సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక పీర్ల సావిడి నుంచి బొడ్రాయి సెంటర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ మాట్లాడుతూ పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ, మండల కార్యదర్శి జి.పిచ్చారావు, లక్ష్మారెడ్డి అప్పిరెడ్డి, రామాంజనేయ నాయక్, ఆవుల వెంకటేశ్వర్లు, దుర్గాబాయి, షేక్ దాదాసాహెబ్, నవాబ్ షరీఫ్, బాలమ్మబారు, కొండా నాయక్ పాల్గొన్నారు.సత్తెనపల్లి : స్థానిక సిపిఎం కార్యాలయం నుండి తాలూకా సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన జరిగింది. సిపిఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య మాట్లాడుతూ ఆర్టికల్ 370 రద్దు సందర్భంగా ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించడానికి జమ్మూ కాశ్మీర్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేస్తున్నట్లు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రకటించిందని, వారిప్పుడు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. సామాన్యులు, పర్యాటకులు లక్ష్యంగా గతంలో దాడులు జరగలేదని అన్నారు. కార్యక్రమంలో కె.శివదుర్గారావు, ఎం.హరిపోతురాజు, జె.రాజ్‌కుమార్, ఎ.వెంకటనారాయణ, పి.రామారావు, ఎస్.వెంకటేశ్వర్లు, జె.స్పందన, షేక్ సైదులు, మస్తాన్‌వలి, పట్టణ పోలీసులు పాల్గొన్నారు. సత్తెనపల్లి రూరల్ : మండలంలోని ఫణిదంలో సిపిఎం కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేసింది. నాయకులు వి.తులసీరామ్, ఆర్.పూర్ణచంద్రరావు, వెంకటేశ్వర్లు, రాజు, సాయి పాల్గొన్నారు. ముప్పాళ్ల : మండలంలోని మాదల గ్రామంలో ప్రజాసంఘాల ఆద్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. సిపిఎం మండల కార్యదర్శి జి.బాలకృష్ణ మాట్లాడారు. ఈ ఘటనకు మతం రంగు పులిమేందుకు బిజెపి యత్నిస్తోందని, అయితే 26 మంది మృతి చెందగా వారిలో 15 మంది ముస్లిములనే విషయాన్ని విస్మరించరాదని ప్రజలను కోరారు. నాయకులు జి.జాలయ్య, కె.సాంబశివరావు, పి.సైదాఖాన్, ఎం.వెంకటరెడ్డి, కె.నాగేశ్వరరావు, సిహెచ్.నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు. ఫిరంగిపురం : మండలంలోని పొనుగుపాడులో సిపిఎం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. సిపిఎం మండల కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి మాట్లాడారు. కె.శ్రీనివాస్‌రావు, షేక్ హుస్సేన్, కె.కోటేశ్వరరావు, ఇ.నాగేశ్వరరావు, డి.సాయి పాల్గొన్నారు.

# వివేకా కేసులో సాక్షుల మృతిపై విచారణ

పులివెందుల: నివాస్ న్యూస్ ప్రతినిదిమాజీ మంత్రి వైఎస్.వివేకానందరెడ్డి హత్య కేసులో సాక్షులుగా ఉన్న వారు ఒక్కొక్కరుగా అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంపై సిట్ విచారణ చేపట్టింది. వివేకా హత్య కేసులో మొత్తం ఆరుగురు సాక్షులు మృతి చెందిన విషయం తెలిసిందే. కీలక సాక్షి రంగన్న మృతితో ఈ కేసును టిడిపి కూటమి ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. వరుసగా సాక్షులు మృతి చెందడంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. రంగన్న కేసును పోలీసులు తిరగదోడుతున్నారు. రంగన్నకు ముందు సాక్షులైన కె.శ్రీనివాసరెడ్డి 2019 సెప్టెంబర్ 3న, వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వాహన డ్రైవర్ నారాయణ యాదవ్ 2019 డిసెంబర్ 6న, డాక్టర్ ఇసి.గంగిరెడ్డి 2020 అక్టోబర్ 3న, గంగాధర్‌రెడ్డి 2022 జూన్ నెలలో, డాక్టర్ అభిషేక్‌రెడ్డి 2025 జనవరి 10న



మరణించారు. దీనిపై గత కొంతకాలంగా పులివెందులలో సిట్ అధికారులు విచారిస్తున్నారు. పట్టణంలో నివాసం ఉంటున్న శ్రీనివాస్‌రెడ్డి బామ్మర్ది కసునూరు పరమేశ్వర్‌రెడ్డి ఇంటికి శనివారం సిట్ బందం వెళ్లి ప్రత్యేక వాహనంలో విచారణ కోసం లింగాల పోలీస్‌స్టేషన్ తీసుకెళ్లారు. అక్కడ సుదీర్ఘంగా విచారించి వాంగ్మూలాన్ని నమోదు చేశారు. ఈ కేసులో మరో కీలక సాక్షి, మృతుడు రంగన్న భార్య సుశీలమ్మను విచారణకు రావాల్సిందిగా సిట్ అధికారులు నోటీసు ఇచ్చారు. వివేకా కేసులో సాక్షులుగా ఉన్న వారి మృతి వెనుక మిస్టరీ ఏమిటన్న దానిపై సిట్ అధికారులు ఫోకస్ పెట్టినట్టు తెలుస్తోంది.

# ఉగ్రదాడినీ ఖండిస్తూ చీరాలలో వస్త్ర వ్యాపారుల ర్యాలీ


చీరాల: నివాస్ న్యూస్ ప్రతినిధి కాశ్మీర్లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని ఖండిస్తూ నిరసనగా చీరాల ఛాంబర్ ఆఫ్ కామర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వస్త్ర దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేసి శనివారం పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు కాశ్మీర్లో జరిగిన ఘటన యావత్ భారత దేశాన్ని కండతడి పెట్టించిందని ఇలాంటి సమయంలో అందరూ దేశానికి మద్దతుగా నిలబడి ఐక్యతను చాటి చెప్పాలని చీరాల ఛాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్షులు తులబందు సురేష్ అన్నారు. ఈక్రమంలో నిరసన ప్రదర్శన చేపడుతున్న సమయంలో చీరాల వ్యాప్తంగా వున్నా అన్ని వ్యాపార దుకాణాలు స్వచ్ఛందంగా మూసి వేశామన్నారు. ర్యాలీ అనంతరం యధావిధిగా దుకాణాలు తెరవనునట్లు




తెలియజేశారు. ఇక నిరసన ర్యాలీ స్థానిక మహాత్మా గాంధీ క్లాత్ మార్కెట్ ప్రాంగణంలోని గాంధీ విగ్రహం నుంచి ప్రారంభించి పట్టణంలోని అన్ని ప్రధాన కూడలి ప్రాంతాల మీదగా సాగింది. అనంతరం స్థానిక గడియార స్తంభం సెంటర్లో మానవహారం ఏర్పాటు చేసి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీరాల ఛాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్షులు తులబందు సురేష్,సెక్రెటరీ చిన్ని లీలాధర్ , చీరాల ఎం జిసి మార్కెట్ అధ్యక్షులు చంద్రశేఖర్, పలువురు అసోసియేషన్ ప్రతినిధులు, పలు దుకాణల వస్త్ర వ్యాపారాలు పాల్గొన్నారు.

## నివాస్ న్యూస్ సినిమా


# పవన్ కళ్యాణ్ నుంచి ఆ విషయం నేర్చుకోవాల్సిందే!



హీరోయిన్లు ఎవరైనా సరే టాలీవుడ్ నుంచి బాలీవుడ్ కు వెళ్తారు. కానీ నిధి అగర్వాల్ మాత్రం బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చి ఇక్కడే సెటిలైపోయింది. నిధి అగర్వాల్ మాత్రం బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చి ఇక్కడే సెటిలైపోయింది. మున్నా మైఖెల్ సినిమాతో హిందీ సినీ పరిశ్రమకు పరిచయమైన నిధికి ఆ సినిమా తర్వాత తెలుగులో అవకాశాలొచ్చాయి. దీంతో అమ్మడు టాలీవుడ్ లోనే సినిమాలు చేసుకుంటూ ఇక్కడే ఉండిపోయింది. తాను ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా వచ్చానని, సినిమాల్లోకి రావడమే తనకు సక్సెస్ తో సమానమని చెప్తున్న నిధి, తాను నమ్మిన కథలను మాత్రమే సెలెక్ట్ చేసుకుని, వాటిపైన మాత్రమే ఫోకస్ చేస్తానని అంటోంది. వరుసగా కమర్షియల్ సినిమాలు చేయడానికి తానేమీ హీరోని కాదని, ఒకవేళ అలా చేసినా అన్నీ ఒకే తరహా సినిమాలు చేస్తున్నానని విమర్శిస్తారని, అందుకే గొప్ప కథలను ఎంచుకుని మరీ చేస్తున్నట్టు నిధి పేర్కొంది అయితే కెరీర్ స్టార్టింగ్ నుంచి యంగ్ హీరోలతోనే సినిమాలు చేసుకుంటూ వచ్చిన నిధి ఒక్క స్టార్ హీరోతో కూడా కలిసి నటించింది లేదనుకుంటున్న టైమ్ లో అమ్మడికి ఒకేసారి పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కుతున్న హరిహర వీరమల్లుతో పాటూ పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ది రాజా సాబ్ సినిమాలో అవకాశాలొచ్చాయి. ఒకేసారి ఇద్దరు స్టార్ హీరోల సరసన ఛాన్స్ రావడంతో నిధి కెరీర్ టర్న్ అయిపోతుం దనుకున్నారంతా. కానీ ఆ సినిమాలు ఇప్పటివరకు రిలీజైంది లేదు. ఏదో కారణాలతో సినిమాలు వాయిదాల మీద వాయిదాలు పడుతుండటంతో చేసేదేమీ లేక నిధి ఆ సినిమాల రిలీజుల కోసం వెయిట్ చేస్తుంది. ఇదిలా ఉంటే ఆ ఇద్దరు హీరోలతో కలిసి నటించిన వర్క్ ఎక్స్‌పీరియెన్స్ ను నిధి తాజాగా ఓ ఇంటర్వ్యూలో షేర్ చేసుకుంది. లైలా స్థానం ఎంతంటే? వీరమల్లు కోసం తాను ప్రత్యేకంగా గుర్రపు స్వారీ, కథక్ నేర్చుకున్నానని, పవన్ తో కలిసి నటించే అవకాశం రావడమే తన అదృష్టంగా భావిస్తున్నట్టు చెప్పిన ఆమె, ఆయన సెట్స్ లో ఉన్నప్పుడు ఎంతో ఏకాగ్రతతో ఉంటారని, యాక్షన్ అని చెప్పగానే చుట్టుపక్కల ఏం జరుగుతుందో కూడా పట్టించుకోకుండా తన పాత్రలోకి వెళ్తారని, ఆయన్ను చూసి ఆ క్వాలిటీని అలవాటు చేసుకోవాలనుకుంటున్నట్టు చెప్పింది నిధి.

# సాయి పల్లవి తర్వాత ధనశ్రీకే ఆ ఛాన్స్

క్రికెటర్ యజ్వేంద్ర చాహల్ – కొరియోగ్రాఫర్ ధనశ్రీ వర్మ విడాకుల వ్యవహారం రచ్చకెక్కిన సంగతి తెలిసిందే. క్రికెటర్ యజ్వేంద్ర చాహల్ – కొరియోగ్రాఫర్ ధనశ్రీ వర్మ విడాకుల వ్యవహారం రచ్చకెక్కిన సంగతి తెలిసిందే. ట్రైనింగ్ క్లాస్‌లో ప్రేమలో పడిన ఈ జంట పెద్దల్ని ఒప్పించి పెళ్లి చేసుకున్నారు. కానీ ఏడాదిలోనే పెళ్లి బ్రేకప్ అవ్వడంతో అభిమానులు ఆందోళన చెందారు. అయితే గతం గతః. ప్రస్తుతం విడాకుల తర్వాత ఎవరి దారిలో వారు ఉన్నారు. కెరీర్ పరంగా ఎవరికి వారు బిజీ అయ్యారు. ధనశ్రీవర్మ తమిళ ఇండస్ట్రీలో ట్యాలెంటెడ్ కొరియోగ్రాఫర్‌గా రాణిస్తున్న సంగతి తెలిసిందే. ఎట్టకేటకు ఈ ప్రతిభావని నటనలో అడుగుపెడుతూ తన తొలి తెలుగు చిత్రానికి సంతకం చేసింది. అది కూడా శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ అధినేత దిల్ రాజు నిర్మించే చిత్రంలో క్రేజీగా అవకాశం అందుకుంది. డ్యాన్స్ బేస్డ్ కాన్సెప్ట్ తో రూపొందనున్న ఈ చిత్రానికి ఆకాశం దాటి వస్తావా అనే క్లాసిక్ టైటిల్ ని ఎంపిక చేసుకున్నారు. సాయిపల్లవి లాంటి కొరియోగ్రాఫర్ కి అవకాశాలు కల్పించిన దిల్ రాజు ఆ తర్వాత నటిగాను పలు చిత్రాలతో ఎంకరేజ్ చేసారు. ఇప్పుడు ధనశ్రీకి అలాంటి అవకాశం కల్పిస్తున్నారు. శ్రీ శశి కుమార్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు.



ఈ నృత్య ప్రధాన చిత్రంలో కొత్త నటీనటులకు అవకాశం కల్పిస్తున్నారు. సినిమాకి సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడి కావాల్సి ఉంది. ధనశ్రీ వర్మ వృత్తి రీత్యా డెంటిస్ట్ అయినా కానీ, సినీరంగంలో కొరియోగ్రాఫర్‌గా ఎదిగారు. ఇప్పుడు నటిగా మారుతున్నారు.

# కన్నప్పకు ప్రభాస్ షాకింగ్ రెమ్యూనరేషన్!

ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను మంచు మోహన్ బాబు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నాడు. మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్టుగా రూపొందుతున్న సినిమా కన్నప్ప. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను మంచు మోహన్ బాబు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నాడు. ఇదిలా ఉంటే ఈ సినిమాలో ప్రభాస్ ఓ కీలక పాత్ర లో నటిస్తున్న విషయం తెలిసిందే. కన్నప్పలో ప్రభాస్ పాత్ర చాలా కీలకంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో ప్రభాస్ నటిస్తున్నాడన్న వార్త బయటకు రాగానే కన్నప్పపై ఉన్నట్టుండి ఒక్కసారిగా హైప్ భారీగా పెరిగింది. ఇప్పటికే ఈ మూవీ నుంచి ప్రభాస్ పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ ను కూడా మేకర్స్ రివీల్ చేశారు. దీంతో కన్నప్పలో కీలక పాత్ర చేస్తున్న ప్రభాస్ రెమ్యూనరేషన్ ఎంత అని తెలుసుకోవాలని అందరూ ఆసక్తిగా ఉన్నారు. మామూలుగా అయితే ప్రభాస్ ఒక్కో సినిమాకు రూ.100 కోట్ల నుంచి



రూ.150 కోట్ల వరకు బడ్జెట్ ను బట్టి ఛార్జ్ చేస్తుంటాడు. అది కాకుండా కొన్ని సార్లు లాభాల్లో వాటా కూడా ఇస్తుంటారు నిర్మాతలు. అంతటి డిమాండ్ ఉన్న ప్రభాస్ కన్నప్ప సినిమా కోసం ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ఈ సినిమాను చేశాడట. కేవలం తమ ఫ్యామిలీతో ఉన్న అనుబంధంతోనే ప్రభాస్ ఈ సినిమాను చేశాడనే విషయాన్ని స్వయంగా మంచు విష్ణు వెల్లడించాడు. ఏప్రిల్ 25న రిలీజ్ కానున్న ఈ సినిమాకు జాతీయ స్థాయిలో ప్రభాస్ కు ఉన్న క్రేజ్ కలిసొచ్చే ఛాన్సుంది. ఈ సినిమాలో ప్రభాస్ తో పాటూ మోహన్ లాల్ కూడా నటించగా, ఆయన కూడా కన్నప్ప సినిమాను ఎలాంటి రెమ్యూనరేషన్ లేకుండా ఫ్రీ గానే చేశాడని విష్ణు తెలిపాడు. ఇదిలా ఉంటే ప్రస్తుతం ప్రభాస్ వరుస సినిమాలతో చాలా బిజీగా ఉన్నాడు. మారుతి దర్శకత్వంలో ది రాజా సాబ్ తో పాటూ హను రాఘవపూడి దర్శకత్వంలో ఫౌజీ సినిమాలు చేస్తున్న ప్రభాస్ ఆ తర్వాత సందీప్ రెడ్డి వంగాతో స్పిరిట్ సినిమానే కాకుండా కల్కి2, సలార్2 సినిమాలను కూడా పూర్తి చేయాల్సి ఉంది.



అవనీత్ కౌర్ హాట్ ఇన్ శారీ